నిత్యావసర సరుకుల పంపిణీ

భీమిని, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఖర్జీభీంపూర్ గ్రామంలోని నిరుపేద కుటుంబాలకు భీమిని పోలీసులు సోమవారం నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై విజయ్ కుమార్ మాట్లాడుతూ వర్షా కాలంలో ఎటూ పనికి వెళ్లలేని పరిస్థితుల్లో ఉన్న నిరుపేద వృద్ధులకు, రోజు కూలీ చేస్తేనే తినగలిగే వారిని గ్రామంలో గుర్తించి వారికి 15కిలోల బియ్యం, నెలకు సరిపడా నిత్యావసర సరకులు అందజేయడం జరిగిందన్నారు. నిరుపేదల ఆకలి తీర్చడం ఎంతో ఆనం దంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్లు లక్ష్మణ్‌చారి, ప్రవీణ్ కుమార్, వినోద్ కుమార్, దీపిక స్థానికులు పాల్గొన్నారు.

'ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించండి'



అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల కలెక్టరేట్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అర్జీ దారులనుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా మంచిర్యాల, చెన్నూరు, వెంకటంపేట, బెల్లంపల్లి, హాజీపూర్, కోటపల్లి, జన్నారం తదితర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు దరఖాస్తులు అందజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయి లో పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. అనంతరం ప్రభుత్వ ఆధ్వ ర్యంలో హెచ్ఐవీ ఎయిడ్స్‌పై నిర్వహించిన రెడ్ మిషన్ క్విజ్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రయ్య, ఆర్డీవో శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యేపై కాంగ్రెస్ నాయకుల తీరు గర్హనీయం



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

మంచిర్యాల కలెక్టరేట్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావుపై కాంగ్రెస్ నాయకుల వ్యవహార శైలి గర్హనీయమని ఎవరికి హానీ తలపెట్టని వ్యక్తిపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేయడం అనైతికమని బీఆర్ఎస్ మంచిర్యాల పట్టణాధ్యక్షుడు గాదె సత్యం అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎల్ఐసీ కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వినాయక నిమజ్జనం సందర్భంగా హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభా వేదికపై కాంగ్రెస్ నాయకులు కావాలని రెచ్చగొడుతూ దివాకర్‌రావుపైకి దూసుకువెళ్లి మైక్ లాక్కోవడం అనైతికమన్నారు. అనంతరం కాంగ్రెస్ నాయకులే పోలీస్ స్టేషన్‌లో తప్పుడుఫిర్యాదు చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. నాలుగుసార్లు మంచిర్యాల ఎమ్మెల్యేగా గెలిచిన సీనియర్ శాసనసభ్యుడిగా, సౌమ్యునిగా పేరు సంపాదించుకున్న దివాకర్‌రావుపై కాంగ్రెస్ నాయకుల వ్యవహార శైలి తీవ్ర ఆవేదనకు గురిచేసిందన్నారు. ఈ సమావేశంలో నాయకులు గోగుల రవీందర్‌రెడ్డి, అంకం నరేష్, మహిళా నాయకురాలు అత్తి సరోజ, మాజీమున్సిపల్ చైర్మన్ పెంటరాజయ్య, బేర సత్యనారాయణ, నాయకులు ఫైమద్, రవి, శ్రీనివాస్, తిరుపతి, ఎర్రన్న, రాజు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రి సందర్శన

లక్షెట్టిపేట, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): ఇటీవల నూతనంగా ప్రారంభించిన లక్షెట్టిపేట ప్రభుత్వ ఆసుపత్రిని లక్షెట్టిపేట కాంగ్రెస్ నాయకులు సోమవారం సందర్శించారు. ఆసుపత్రికి చికిత్స నిమిత్తం వచ్చిన ప్రజలను ఆసుపత్రి సౌకర్యాలను అదే విధంగా రోగులకు ప్రభుత్వం అందించే ఆహారం గురించి అడిగి తెలుసుకున్నారు. పార్టీ మండల అధ్యక్షుడు పింగిళి రమేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండీ ఆరీఫ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొప్పు సుమన్, నాయకులు పోచ్ కుమార్ ఉన్నారు.

అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడేనా..?

> పర్మిట్‌లు ఉన్నాయన్న పేరుతో మట్టి, మొరం ఇష్టారీతిన తరలిస్తు న్నా రెవెన్యూ, మైనింగ్ శాఖల అధికారులు పట్టించుకోక పోవడంతో గ్రామస్థులు ఆందోళనబాట పడుతున్నారు. భా రీ వాహనాల రాకపోకలతో రోడ్డంతా బురదమయంగా మారి, కాలినడక వెళ్లేందుకు కూడా ఇబ్బందులు పడుతున్నామని మొర పెట్టుకున్నా...వినేవారు కరువయ్యారు. గతం లోనూ ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా గుట్ట లో మట్టి తవ్వకాలు జరుపుతూ ఇతర ప్రాంతాలకు తరలిస్తున్న విషయమై 'కరుగుతున్న గుట్ట' శీర్షికన 'ఆంధ్రజ్యో తి' జిల్లా అనుబంధంలో కథనం ప్రచురితమైంది.

- మట్టి, మొరం తరలింపుపై గ్రామస్థుల ఆందోళన
- రోడ్లు చెడిపోతున్నాయంటూ వాహనాల అడ్డగింత
- అయినా ఖాతరు చేయని అక్రమార్కులు
- ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఇతర ప్రాంతాలకు తరలింపు..?



వందురుగూడ వద్ద వాహనాలను అడ్డుకున్న గ్రామస్థులు (ఫైల్)



వాహనాల రాకపోకలతో బురదమయంగా మారిన రోడ్డు

మంచిర్యాల, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): దండేపల్లి మండలం వందురుగూడ శివారులో గ్రామ శివారులో సర్వే నంబర్ 9లో సుమారు 70 ఎకరాల్లో గుట్ట విస్తరించి ఉంది. గుట్టలో ఉన్న మొరం, మట్టి మంచి నాణ్యతతో కూడింది కావడంతో దానికి రెక్కలు వచ్చాయి. ధన దాహంతో స్థానికంగా కొందరు కాంట్రాక్టర్ల అవతారం ఎత్తి గుట్టలో అక్రమ తవ్వకాలు చేపట్టడమే గాకుండా, బహిరంగంగా రియల్ ఎస్టేట్ వెంచర్లకు మొరం, మట్టి తరలిస్తూ అక్రమ మార్గంలో లక్షలు సంపాదిస్తున్న విషయాన్ని 'ఆంధ్రజ్యోతి' తన కథనం ద్వారా వెలుగులోకి తెచ్చింది. దీంతో కొంత కాలంపాటు స్తబ్దంగాఉన్న అక్రమార్కులు, అనంతరం అనుమతులు తెచ్చుకున్నామని ప్రచారం చేసు కుంటూ ఇటీవల మళ్లీ తవ్వకాలు ప్రారంభించారు.

సోలార్ ప్రాజెక్టు అవసరాల పేరుతో...

మండలంలోని అందుగులపేట గుట్టపై మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు ప్రత్యేక చొరవతో ఒక మెగావాట్ సామర్థ్యంగల ఇందిరా మహిళాశక్తి సోలార్ పవర్ ప్రాజెక్టుకు రూ.3 కోట్ల అంచనా వ్యయంతో రూపకల్పన చేశారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు రెండు నెలల క్రితం శంకుస్థాన చేశారు. దాని సమీపంలోనే రాష్ట్ర ప్రభుత్వ పథకమైన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవనం నిర్మాణం కూడా జరుగుతోంది. దీంతో వాహనాల రాకపోకలకోసం గుట్టపైన చదును చేశారు. వాహనాలు పైకి వెళ్లేందుకు రోడ్డును నిర్మించాల్సి ఉండగా, గుట్టలో తవ్విన మొరం, మట్టిని ఇందుకోసం వినియోగిస్తున్నారు. ఇదే అదునుగా తవ్విన మొరం, మట్టిని గుట్టచుట్టూ ఇతర ప్రాంతాల్లో విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారనే ప్రచారం జరుగుతోంది.

ఇందిరమ్మ ఇళ్లకు వినియోగిస్తున్నామని...!

వందురుగూడ సమీపంలోని గుట్టలో మొరం, మట్టి తవ్వకాలకు అనుమతులు పొందామని చెబుతున్నప్పటికీ, నిబంధనల మేరకు ఆ మట్టిని...

- తరువాయి 7లో

అంబులెన్స్ తనిఖీ

జన్నారం, సెప్టెంబరు8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని 108 అంబులెన్స్‌ను సోమవారం మేనేజర్ శ్యామ్‌లాల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంబులెన్ పరికరాలు ఏ కండిషన్‌లో ఉన్నాయో అని అడిగి తెలుసుకున్నారు. ప్రతి పరికరాన్ని క్షుణ్ణంగా పరిశీలిచంఆరు. వాహనాలన్ని ఎప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రతిగ్రామంలో ఈ 108 సేవలు అందుతన్నాయా అని ఫోను వచ్చిన 15నిమిషాల్లోనే అంబులెన్స్ చేరుతుందని అన్నారు. మండల కేంద్రంలో ప్రతినెలకు 150కిపైగా కేసులను ఆసుపత్రికి తరలిస్తున్నామని అన్నారు. అంబులెన్స్‌లోనే డెలీవరి కేసులు కూడ అందిస్తున్నామన్నారు. జిల్లాలోని 108 వాహనం సేవలు మొదటి స్తానంలో ఉన్నాయని అన్నారు. ఆయనవెంట ఈఎంటీ కిషన్, రమేశ్, పైలెట్ రఫీ, గంగాధర్, రవి ఉన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

వేమనపల్లి, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సుంపుటం, జాజులపేట, ముక్కిడిగూడెం గ్రామాల్లో సోమవారం నీల్వాయి ఎస్ఐ కోటేశ్వర్ సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి బ్యాంకు ఖాతా, ఏటీఎం, ఓటీపీ నెంబర్లు అడిగితే చెప్పవద్దన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ చదువుకోవాలన్నారు. ప్రజలకు ఏదైనా ఆపద ఉంటే డయల్100కు సమాచారం అందించాలన్నారు. పోలీసులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో నీటి సమస్య పరిష్కరించండి

సబ్‌కలెక్టర్‌కు నిరుద్యోగుల వినతిపత్రం



సబ్‌కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నిరుద్యోగులు

బెల్లంపల్లి, సెప్టెంబరు8 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని గ్రంథాలయంలో నీటి సమస్య పరిష్కరించాలని కోరుతూ సోమవారం ఆర్డీవో కార్యాలయంలో సబ్‌కలెక్టర్ మనోజ్‌కు నిరుద్యోగులు వినతిపత్రం అందజేశారు. కొన్నినెలలుగా గ్రంథాలయంలో పోటీపరీక్షలకు సన్నద్ధమవుతున్నామని, బోరులేకపోవడంతో తాగునీటి సమస్య తీవ్రంగాఉందన్నారు. గ్రంథాలయం ఆవరణలో నూతన బో రు ఏర్పాటు చేసి శాశ్వతంగా తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు కృషిచేయాలని సబ్‌కలెక్టర్‌కు విన్నవించుకున్నారు త్వరలోనే తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతానని సబ్‌కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగిరి శ్రీకాంత్, మురళీ, సాగర్, ప్రవీణ్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మికులు ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలి....

వ్యవసాయ కార్మికులు, ఉపాధికూలీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం సబ్‌కలెక్టర్‌కు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. కూలీలకు 700 రూపాయల కూలీ ఇవ్వాలని ఉపాధి హామీ పథకానికి పట్టణ ప్రాంతాలకు విస్తరింపచేయాలన్నారు. పని ప్రదేశాల్లో కనీస మౌళిక వసతులు కల్పించాలని కోరారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని వెంటనే అమలు చేయాలని, వ్యవసాయ కార్మిక కుటుంబాలని 12వేల నగదు ఇవ్వాలని కోరారు. అర్హతగల వారందరికి పెంచన్లు మంజూరు చేసే విధంగా చూడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సీనియర్ నాయకులు చిప్ప నర్సయ్య, నాయకులు పాల్గొన్నారు

అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయండి



ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మార్వో దిలీప్‌కుమార్

లక్షెట్టిపేట, సెప్టెంబరు, 8(ఆంధ్రజ్యోతి): పటణంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో మండలంలోని కొత్తూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గుండ శ్రీనివాస్ గ్రామంలో అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. అదే విధంగా లక్షెట్టిపేట మున్సిపాలిటీలోని ఊత్కూర్‌ను విద్యుత్ అధికారులు పట్టించుకోవడం లేదని విద్యుత్ వైర్లు ఇళ్ల పైనుంచి వెళ్లినా పట్టించుకోవడం లేదని ఎన్ని సార్లు చెప్పినా సరిచేయడం లేదంటూ ప్రజావాణిలో పిర్యాదు చేసారు. ఈ సందర్భంగా తహసీల్దార్ దిలీప్‌కుమార్ మాట్లాడుతూ వచ్చిన ఫిర్యాదులను సంబంధిత అధికారులకు పంపించి తక్షణమే వాటిని పరిష్క రించే విధంగా చూస్తామన్నారు.

పింఛన్లు పెంచాలని వికలాంగుల ధర్నా

- పలువురిపై కేసు నమోదు



కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు, వికలాంగులు

నస్పూర్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మానిఫెస్టోలో పొందుపర్చిన విధంగా పింఛన్లను పెంచాలని డిమాండ్ చేస్తూ సోమవారం నస్పూర్‌లోని కలెక్టరేట్ ఎదుట వికలాంగులు, వృద్ధులు ఎమ్మార్పీఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. కలెక్టరేట్ గేట్లను ఎక్కి కొందరు నాయకులు నినాదాలు చేశారు. వారిని పోలీసులు అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. వినతి పత్రం ఇవ్వడానికి వెళ్తూ నినాదాలు చేస్తూ కొందరు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు కలెక్టర్ చాంబర్ వైపు వెళ్లారు. అనంతరం వికలాంగుల, వృద్ధుల, వితంతువుల సమస్యలను పరిష్కరించి పింఛన్లను పెంచాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వృద్ధులకు 4 వేలు, వికలాంగులకు 6 వేల రూపాయల పెన్షన్లను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో వికలాంగుల సంఘం నాయకులు రాజయ్య, రజిత, సబిత, ఎమ్మార్పీఎస్ నాయకులు మల్లేష్, శంకర్ పాల్గొన్నారు.


● కేసు నమోదు..

కలెక్టర్ క్యాంపు కార్యాలయంలోకి అక్రమంగా ప్రవేశించి, కలెక్టర్ సీసీ రాయలింగు విధులను ఆటంకం కలిగించడంతో పాటు దురుసుగా ప్రవర్తించి వారిపై ఎస్సై ఉపేందర్ రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారని సీఐ అశోక్ తెలిపారు. సీసీ రాయలింగు ఫిర్యాదు మేరకు చెన్నూరి సమ్మయ్య, జిలకర శంకర్, జీడి సీరంగం, లింగంపల్లి శ్రీనివాస్, మంతెన మల్లేష్, బానయ్యలతో పాటు మరికొందరిపై కేసు నమోదు చేశామన్నారు.

కలెక్టర్ చాంబర్‌లోకి వెళ్లి ఆందోళన

మంచిర్యాల కలెక్టరేట్ : దివ్యాంగులకు ప్రభుత్వం పింఛన్‌లు పెంచాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఎమ్మార్పీఎస్, వికలాంగుల సంఘం నాయకులు కలెక్టరేట్ చాంబర్‌లోకి వెళ్లి ఆందోళన చేశారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చెన్నూరి సమ్మయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు వికలాంగులకు పింఛన్ పెంచాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం ఇచ్చేందుకు కలెక్టరేట్ చాంబర్‌లోకి వెళ్లగా కలెక్టర్ లేకపోవడంతో చాంబర్‌లో కూర్చుని నినాదాలు చేశారు. ఈ క్రమంలో పాలన అధికారి రాజేశ్వర్‌కు వినతి పత్రం ఇచ్చి వెళ్లిపోయారు.

బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా రఘునాథ్ వెరబెల్లి



మంచిర్యాల, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా జిల్లా మాజీ అధ్యక్షుడు రగునాథ్ వెరబెల్లిని నియమించినట్లు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రాంచందర్‌రావు సోమవారం ప్రకటించారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించినందుకు ప్రధాన మంత్రి మోదీ, రాష్ట్ర అధ్యక్షుడికి ధన్యవాదాలు తెలిపారు.

రోడ్డుపై బైఠాయించి నిరసన

కాసిపేట, సెప్టెంబరు 8 (ఆంధ్ర జ్యోతి) : మండలంలోని కొండా పూర్ యాప రహదారిపై ఏర్పడిన గుంతలను పూడ్చి మరమ్మతులు చేయాలని కోరుతూ సోమవారం మాదిగ హక్కుల దండోరా సంఘం మండల అధ్యక్షుడు అట్కపురం రమేష్ రోడ్డుపై బైఠాయించి ఫ్లకార్డుతో నిరసన తెలిపారు. రెండేళ్లుగా కొండాపూర్ యాపరహదారి గుంతలమ యంగా మారి వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారన్నారు. దీనిపై అధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు అందించినా పట్టించుకోవడం లేదన్నారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ దృష్టికి తీసుకువెళ్లినా ఆయన పట్టించుకో లేదన్నారు. వెంటనే ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేయాలని కోరారు. దేవాపూర్ పోలీ సులు చేరుకుని రోడ్డుకు మరమ్మతులు చేసేలా ప్రభుత్వందృష్టికి తీసుకువెళ్తా మని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

తెరుచుకున్న సత్యదేవుడి ఆలయం

దండేపల్లి సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): సంపూర్ణ చంద్రగ్రహణం ముగిసినందున గూడెం సత్యనారాయణ స్వామి ఆలయంలో సంప్రోక్షణ పూజలతో ఆలయం తెరుచుకుంది. సోమవారం తెల్లవారు జాము నుంచే సత్యదేవుడి ప్రధానాలయంలో ఆలయ అర్చకులు ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. సంప్రోక్షణ పూజల అనంతరం ఉదయం 9 గంటల తర్వాత భక్తులకు దర్శనానికి అనుమతిచ్చారు.

శ్రీరాంపూర్ ఐటీఐ ప్రిన్సిపాల్‌కు సన్మానం



ప్రిన్సిపాల్‌కు జ్ఞాపిక అందిస్తున్న మంత్రి వివేక్

శ్రీరాంపూర్, సెప్టెంబర్ 8 (ఆంధ్రజ్యోతి) :శ్రీరాంపూర్ ఐటీఐ ప్రిన్సిపాల్ సుజాతను కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ఘనంగా సన్మానించారు. డిపార్ట్‌మెంట్‌ఆఫ్ ఎంప్లాయ్‌మెంట్ అండ్ ట్రైనింగ్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో టీచర్స్ డే నిర్వహించారు. ఇందులో మంత్రి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రవ్యా ప్తంగా ఉన్న 61 ఏటీసీలకు గాను 54 ఏటీసీల్లో 100 శాతం ప్రవేశాలు కల్పించడం సంతోషంగా ఉందన్నారు.

మంచిర్యాలక్రైం : మంచిర్యాల ఐటీఐ ఏటీసీలో వందశాతం అడ్మిషన్లు పూర్తిచేసి రాష్ట్రంలో 4వస్థానంలో నిలిచిన ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ వై. రమేశ్‌కు, సిబ్బంది శ్రీధర్‌రాజు, వెంకటేశ్వర్లు, ఎంఏ హఫీజ్, డిప్యూటి ట్రైనింగ్ ఆఫీసర్లకు టీచర్స్‌డే సందర్భంగా ఉత్తమ అవార్డులను హైదరాబాద్‌లో వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. హైదరాబాద్ ఆడిటోరియంలో ఉత్తమ ప్రతిభ పురస్కర అవార్డులు అందుకున్నందుకున్నారు. పేద విద్యార్థులు మంచి నైపున్య శిక్షణ ఇచ్చి వివిధ కంపెనీల్లో ఉపాది పొందుటకు మంచి విలువలు నేర్పించి వారి భవిష్యత్ బాటలు వేసి నందుకుగాను ఈఅవార్డులను అందు కున్నారు.

యూరియా కోసం రోడ్డెక్కిన రైతులు

- ఎరువుల లారీ అడ్డగింత



చెన్నూరు ఐబీ చౌరస్తా వద్ద ధర్నా చేస్తున్న రైతులు



కోటపల్లిలో పడేసిన జిరాక్స్ కాపీలను ఏరుకుంటున్న రైతులు

చెన్నూరు, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : చెన్నూర్‌లో యూరియాకోసం రైతులు రోడ్డెక్కారు. సోమవారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన దాదాపు 500మంది రైతులు ప్రాథమికవ్యవసాయ సహకార సంఘం గోదాం వద్దకు చేరుకుని యూరియా కోసం నిరీక్షించారు. యూరియా ఇస్తారనే సమాచా రంతో రైతులు వ్యవసాయ పనులను వదిలిపెట్టి గోదాంవద్దకు చేరుకున్నారు. తీరా గోదాం వద్దకు వెళ్లాక యూరియా ఇవ్వడం లేదని అధికారులు చెప్పడంతో రైతులు రోడ్డెక్కారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఐబీచౌరస్తా వద్దకు చేరుకున్న రైతులు రాస్తారోకో చేపట్టారు. ఇదే సమయంలో పట్టణంలోని ఓ ఎరువుల డీలర్‌కు వస్తున్న ఎరువుల లారీని అడ్డుకున్నారు. అక్కడే ఉన్న పోలీసులు రైతులతో మాట్లాడి నచ్చ జెప్పడంతో వారు ధర్నాను విరమించి వెళ్లిపోయారు.

లక్షెట్టిపేట: పట్టణంలోని జెండవెంకటాపూర్ సహకార సంఘం కార్యాలయం ముందు యూరియా కోసం సోమవారం రైతులు ఆందోళన చేసారు. ప్రస్తుతం జెండ వెంకటాపూర్ సహకార సంఘానికి కేవలం 220 యూరియా బస్తాలు రావడంతో ఇప్ప టికే సంబంధిత పట్టా పుస్తకం, ఆధార్‌కార్డు ఇచ్చిన రైతులు ఉండటంతో వాళ్లకు ఇవ్వలేక ఇటు కొత్తగా వచ్చిన రైతులకు అందించలేకపోయారు. ఉన్న యూరియా మొత్తం రైతులకు అందజేసిన అధికారులు మిగిలిన రైతులకు మరోలోడ్ వచ్చిన తర్వాత ఇస్తామని చెప్పడంతో రైతులు వెనుతిరిగి వెళ్లిపోయారు.

దండేపల్లి : యూరియాకోసం రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గంటల తరబడి క్యూలైన్లలో నిలబడ్డా కొందరికి యూరియా దొరకకపోవడంతో నిరాశతో వెనుదిరిగి వెళ్లిపోతున్నారు. సోమవారం ఉదయం దండేపల్లి మండలంలోని పలు గ్రామాలకు చెందిన రైతులు దండేపల్లిలో నెల్కివెంకటాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం వద్దకు చేరుకున్నారు. కార్యాలయం తెరవకపోవడంతో క్యూలైన్లలో ఉండలేక వారివెంట తెచ్చుకున్న భూపత్రాలను వరుస క్రమం పెట్టారు. కార్యాలయం తెరిచిన తర్వాత యూరి యా తీసుకెళ్లారు. గూడెం, నెల్కివెంకటాపూర్‌కు 60 టన్నుల యూరియా వచ్చిందని, ఇంకా రైతులకు సరి పడా యూరియా తెప్పిస్తామని, ఎవరు ఆందోళన చెందవద్దని మండల వ్యవసాయ అధికారి గొర్ల అంజిత్ కుమార్ తెలిపారు.

ఉదయం 5 గంటల నుంచే క్యూలైన్..

కోటపల్లి : మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద యూరియా పంపిణీ జరగడం తో రైతులు బారులు తీరారు. ఉదయం 5 గంటల నుంచే రైతులు క్యూలైన్‌లు కట్టారు. టోకెన్ సిస్టం ప్రకారం అధికారులు యూరియా పంపిణీకి శ్రీకారం చుట్టగా ఆధార్‌కా ర్డు, పట్టా పాస్‌బుక్ జిరాక్స్ ప్రతులను అధికారులకు అప్పగించారు. రైతులు అధిక సంఖ్యలో రావడం, సరి పడ యూరియా లేకపోవడం, మరో వైపు రైతులు ఆందోళనకు దిగడంతో పీఏసీఎస్ సిబ్బంది జమ చేసిన జిరాక్స్ ప్రతులను బయట పడేశారు. దీం తో రైతులు తమ జిరాక్స్ కాపీలను వెతుక్కున్నారు. నాలుగులోడ్‌ల యూరియా అందుబాటులో ఉండగా వేల సంఖ్యలో రైతులు పంపిణీ కేంద్రానికి చేరుకోవడంతో ఓదశలో గొడవలు చెలరేగాయి. దీంతో పోలీసు బందోబస్తు మధ్య వ్యవసాయశాఖ ఏడీ చత్రునాయక్ కొద్దిసేపు యూరియా పంపిణీ చేశారు. క్యూలో నిల్చున్న సర్వాయిపేట గ్రామానికి చెందిన గుగులోత్ దేవుల నాయక్ అనే రైతు మూర్ఛ (ఫిట్స్)వచ్చి కింద పడిపోవడంతో అక్కడున్న రైతు లు స్థానిక ఆసుపత్రికి తరలించారు. కొంత మందికే ఒక్కో బస్తా యూరియా అందింది.

గుంతల రోడ్లు.. ప్రయాణికుల అవస్థలు



రోడ్డుపై ఏర్పడిన గుంతలు

జైనూర్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని జామ్ని పంచాయతీ పరిధిలో గల సంబాజీగూడ నుంచి జైనూర్ మండల కేంద్రంమీదుగా ఆదిలాబాద్ జిల్లాకేంద్రానికి రాకపోకలు నిర్వహించే ప్రధాన రోడ్డుపై గుంతలు పడడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. మండలంలోని జంగాం హనుమాన్ ఘాట్‌వరకు రోడ్డుపై గుంతలు పడ్డాయి. దీంతో వాహనదారుల ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని గత అసెంబ్లీ సమావేశంలో ఎమ్మెల్యే కోవ లక్ష్మి ప్రస్తావించారు. జామ్ని నుంచి జంగాం ఘాట్ వరకు రోడ్డు అధ్వానంగా మారిందని చెప్పారు. ఇదే రోడ్డు పైనుంచి ఉన్నతాధికారులు రాకపోకలు సాగిస్తున్నా మరమ్మతులకు నోచుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఇటీవల మార్లవాయి గిరిజన వసతి గృహంలో పల్లె నిద్ర కోసం జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు సైతం పర్యటించి పరిశీలించినా మరమ్మతులు చేపట్టడం లేదని చెబుతున్నారు. ద్విచక్ర వాహనదారులు పలుమార్లు అదుపుతప్పి పడిపోయిన సంఘటనలు ఉన్నాయి. రాత్రివేళల్లో మరింత ఇబ్బందులు పడాల్సి వస్తోందని చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

నీటి గుంతలు.. తప్పిన తిప్పలు

- గుట్టలపై పోడు వ్యవసాయం
- నీటి లభ్యత లేక అవస్థలు
- గుంతను తవ్వి వాన నీటిని ఒడిసిపడుతున్న రైతులు



వ్యవసాయ క్షేత్రంలో భూమి పక్కన నీటి గుంతను ఏర్పాటు చేసుకున్న తోడ్సం రాజు

జైనూర్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): మన్యం అనగానే మొదట గుర్తుకొచ్చేది దట్టమైన అడవులు, ఎత్తైనగుట్టలు, జాలువారే జలపాతాలు. వీటి మధ్య గిరిజనులు పోడువ్యవసాయం చేస్తు జీవనం సాగిస్తున్నారు. గుట్టపై ప్రాంతంలో పోడుసాగు కసరత్తుతో కూడుకున్నపని. రాళ్లురప్పల మధ్య పంటలు పండించడం ఒకఎత్తయితే నీటిని సమకూర్చుకోవడం మరోఎత్తు. సాగు ప్రారంభం నుంచి పంటలు చేతి కొచ్చే వరకు రైతులు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుత వానాకాలంసీజన్‌లో ఏజెన్సీ మండలాల్లోని రైతులు మొక్కజొన్న, పత్తి, కంది, జొన్న తదితర పంటలు పండిస్తున్నారు. సాగులో కీలకమైన నీటికోసం రైతులు అవస్థలు పడుతున్నారు. పలువురు వినూత్నంగా ఆలోచిస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. పంటలకు నీటితడులు అందించడానికి ఎక్కువగా వర్షాలపైనే ఆధారపడుతుంటారు. కానీ రసాయన మందుల పిచికారీ సమయంలో ఇబ్బందులు ఎదురయ్యేవి. గుట్ట కింది నుంచి బిందెలతో నీరు తెచ్చుకొని ఉపయోగించుకునేవారు. వర్షపునీటిని ఒడిసిపట్టుకొని సాగుకు ఉపయోగిచు కునేలా ఓ రైతుఆలోచన చేశాడు. గతఏడాది మండలంలోని పవర్‌గూడకు చెందిన తోడ్సంరాజు అనే యువ రైతు ఎండాకాలంలో తన వ్యవసాయక్షేత్రంలో పది అడుగుల వెడల్పు, పది అడుగుల పొడవు, ఆరు అడుగుల లోతుతో గుంతనుతవ్వి పాలిథిన్‌కవర్లతో కప్పి ఉంచారు. వర్షాకాలంలో కురిసిన వర్షాలకు గుంతలో చేరిన నీటితోనే పంటలకు మూడు నాలుగుసార్లు రసాయన మందులు పిచికారీ చేయడంతో పాటు పశువులకు తాగడానికి సైతం సద్వినియోగం చేసుకున్నాడు. ఈ విధానం ఫలితాన్ని ఇవ్వడం గమనించిన మిగితా రైతులు గుట్ట ప్రాంతంలో తమ క్షేత్రాల్లో ఈ ఏడాది ఎండాకాలంలో గుంతలు తవ్వుకున్నారు. ప్రస్తుత వర్షాలకు వాటిలో నీరునిల్వ ఉండటంతో తమ కష్టాలు తప్పాయని హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఉపాధిహామీ పథకం వర్తింపజేయాలి..

- మడావి రాము, పోడు రైతు

ఉపాధిహామీ పథకంలో వ్యవసాయ భుముల్లో భాగంగా కాలువలు, ఫారంపాండ్‌లు, నర్సరీలకు నిధులు అందిస్తున్నారు. దీని మాదిరిగానే పోడు వ్యవసాయంలోనూ నీటి గుంతలు తవ్వేందుకు నిధులు మంజూరు చేసేలా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలి. పోడు రైతులను ఆదుకోవాలి.

రేపటిలోగా అభ్యంతరాలు తెలియజేయాలి

ఆసిఫాబాద్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయ విస్తరణ అధికారుల ఖాళీల భరీ కోసం తిరస్కరించిన జాబితాలో అభ్యంతరాలు ఉంటే ఈనెల 10లోగా తెలియజేయాలని జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాస్‌రావు ఒక ప్రకటనలో సూచించారు. వ్యవసాయశాఖలో ఖాళీగా ఉన్న వ్యవసాయ విస్తరణ అధికారుల ఖాళీల భర్తీ కోసం వచ్చిన దరఖాస్తులను పరిశీలించిన తర్వాత అర్హుల, తిరష్కరించిన దరఖాస్తు దారుల జాబితాను జిల్లా వ్యవసాయశాఖ అధికారి కార్యాలయంలో ప్రదర్శించామన్నారు. స్థానికేతరులు, ఐకార్ గుర్తింపు పొందని విశ్వవిద్యాలయాల్లో చదువుకున్న వారిని తిరస్కరించామని తెలిపారు. ఇందులో ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే నేరుగా గాని, ఫోన్ ద్వారా గానీ సంప్రదించలన్నారు. పూర్తి వివరాల కోసం ఉదయ్‌కిరణ్, జూనియర్ అసిస్టెంట్ సెల్ నంబరు 7995565603లో సంప్రదించాలని సూచించారు.

అదుపు తప్పి లారీ బోల్తా

భీమారం, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): భీమారం మండల కేంద్రంలోని మాంతమ్మ దేవాలయం సమీపంలో నాందేడ్ నుంచి జగిత్యాల వైపు చక్కర లోడుతో వెళ్తున్న లారీ టైర్లు పంచర్ కావడంతో అదుపు తప్పి బోల్తాపడింది. ఆదివారం రాత్రి మాంతమ్మ దేవాలయం సమీపానికి రాగానే లారీ టైర్లు పంచర్ కావడంతో లారీ బోల్తా పడింది. దీంతో పక్కనే ఉన్న తీగదారి పొదల్లోకి లారీ దూసుకుపోయింది. డ్రైవర్ సతేందర్, క్లీనర్‌కు ఎలాంటి ప్రమాదం జరగలేదు. జాతీయ రహదారి కావడంతో కొద్ది సేపు వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. విషయం తెలుసుకున్న ఎస్‌ఐ శ్వేత సంఘటన స్థలానికి చేరుకుని వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చూశారు.

మనస్తాపంతో మహిళ ఆత్మహత్యాయత్నం

మందమర్రిటౌన్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని రాజీవ్‌నగర్‌కు చెందిన గంగుల శాంత అనే మహిళ గడ్డి మందు తాగి ఆదివారం రాత్రి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. కాలనీలో కొద్ది రోజులుగా శాంత కుటుంబానికి పాత కక్షలతో గొడవలు జరుగుతున్నాయి. ఆదివారం కాలనీ వాసులు పంచాయతీ పెట్టగా క్షమాపణ చెప్పాలనడంతో శాంత నిరాకరించింది. దీంతో ఆమెపై పోలీస్‌స్టేషన్‌లో కేసు పెట్టేందుకు ప్రయత్నించగా శాంత మనస్తాపం చెంది గడ్డి మందు తాగింది. దీంతో కుటుంబీకులు చికిత్స నిమిత్తం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి అక్కడ నుంచి వరంగల్‌లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు.

పాముకాటుతో మహిళ మృతి



జానాబాయి(ఫైల్)

వాంకిడి, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నార్లాపూర్ గ్రామానికి చెందిన వడ్గరే జానాబాయి(34) పాముకాటుతో మృతి చెందినట్లు ఎస్సై మహేందర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం శనివారం తన భర్త శంకర్‌తో కలిసి వ్యవసాయ పనులకు వెళ్లింది. సాయంత్రం చేనులో పనులు చేస్తుండగా పాము కాటువేసింది. వెంటనే ఆమెను చికిత్సకోసం ఆసిఫాబాద్ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందింది. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై మహేందర్ తెలిపారు.

పిచ్చికుక్కల బారి నుంచి కాపాడాలి

చెన్నూరు, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని 14వ వార్డులో పిచ్చి కుక్కల బారినుంచి కాపాడాలని మాజీ కౌన్సిలర్ స్రవంతిసురేష్‌రెడ్డి మున్సిపల్ కమిషనర్‌కు సోమవారం వినతిపత్రం అందించారు. వార్డులో పిచ్చి కుక్కలను ప్రజల వెంటపడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాయన్నారు. కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ పేర్కొన్నట్లు తెలిపారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

చెన్నూరు, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): చెన్నూరు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా సోమవారం పట్టణంలోని హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు జాడి తిరుపతి, కార్యదర్శి శ్రీనివాస్, సాగర్, వెంకటేశ్వర్, సదానందం, మల్లికార్జున్‌రెడ్డి, ప్రతాప్‌సింగ్, ప్రధానోపాధ్యాయుడు మహేశ్వర్‌రెడ్డి, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు ఎదుట బాధితుల ఆందోళన

చెన్నూరు, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఎస్‌బీఐ 2 బ్యాంక్ ముందు సోమవారం గోల్డ్‌లోన్ బాధితులు ఆందోళనకు దిగారు. బ్యాంకులో స్కామ్ జరిగి 20 రోజులు గడుస్తున్నప్పటికీ సంబంధిత అధికారుల నుంచి ఎలాంటి హామీ రావడం లేదని వారు వాపోయారు. పోలీసులు బంగారాన్ని రికవరీ చేసినప్పటికీ బ్యాంకు అధికారులు మాత్రం తాకట్టు పెట్టిన బంగారం ఎప్పుడు ఇస్తారో వెల్లడించడం లేదని వారన్నారు. దీంతో బాధితులంతా అక్కడకు చేరుకుని బ్యాంకు అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. స్పష్టమైన హామీ ఇస్తేనే బ్యాంకు లావాదేవీలు నడవాలని లేకపోతే బ్యాంకును మూసివేయాలని వారు డిమాండ్ చేశారు. బ్యాంకు అధికారులు మాత్రం జరిగిన సంఘటనపై నివేదికలు బ్యాంకు ఉన్నతాధికారులకు పంపించినట్లు తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తాకట్టు పెట్టిన బంగారం ఇచ్చే విషయం చెబుతామని పేర్కొనడంతో బాధితులంతా అక్కడి నుంచి వెళ్లిపోయారు.

విద్యార్థుల ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలి

బెజ్జూరు, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలని కాగజ్‌నగర్ ఏటీడీవో శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండలంలోని సోమిని గ్రామంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని రికార్డులు, వంట గది, స్టాకును పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. అనంతరం పాఠశాలలో జరుగుతున్న మర మ్మతు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పాఠాలు బోధించారు. హెచ్‌ఎం భిక్షమయ్య ఉన్నారు.

భక్తి శ్రద్ధలతో మిలాద్ ఉన్ నబీ

వాంకిడి, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): మిలాద్ ఉన్ నబీ వేడుకలను సోమవారం మండల కేంద్రంలో ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. స్థానిక మసీదు నుంచి మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా బంబార గ్రామ సమీపంలో గల ఈద్గా వరకు శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈద్గా వద్ద సాముహిక ప్రార్థనలు నిర్వహించారు. మహ్మద్ ప్రవక్త ప్రవచనాలు ఆచరించి లోకకల్యాణానికి పాటు పడాలని మత పెద్దలు వివరించారు. కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ మండల అధ్యక్షుడు షేక్ హమీద్, కమిటీ సభ్యులు, యువకులు, ముస్లిం పాల్గొన్నారు.



వాంకిడిలో ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లింలు

యూరియా కోసం రైతుల ధర్నా

రెబ్బెన, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో సోమవారం యూరియా కోసం రైతులు జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. నెల రోజులుగా యూరియా కోసం ప్రతి రోజు తాము మండల కేంద్రానికి వస్తున్నప్పటికీ యూరియా దొరకటం లేదని రైతులు ఆరోపించారు. జాతీయ రహదారిపై రాస్తారోకో చేయటంతో పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. సీఐ సతీష్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని రైతులకు నచ్చజెప్పారు. ఉన్నతాధికారులతో మాట్లాడి యూరియా అందేలా కృషిచేస్తానని హామీ ఇవ్వటంతో ఆందోళన విరమించారు.



రెబ్బెనలో రాస్తారోకో చేస్తున్న రైతులు

మొక్కుబడిగా 'ఉపాధి హామీ' ప్రజావేదిక

సిర్పూర్(యు), సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం జాతీయ ఉపాధి హామీ పథకం ప్రజా వేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ ఉపాధి హామీ పథకం కింద 2024-25 సంవత్సరంలో చేపట్టిన పనులకుగాను వారం రోజులుగా సామాజిక తనిఖీ బృందాలు ఆయా గ్రామాల్లో తనిఖీలు నిర్వహించారు. ప్రజావేదిక మొక్కుబడిగా సాగింది. ఇందులో అధికారులు, సిబ్బంది పాల్గొన్నా ప్రజలు పాల్గొనాలి. సామాజిక తనిఖీ బృందాలు ఆయా గ్రామాల్లో నిర్వహించిన తనిఖీలో తేలిన అంశాలను ప్రజావేదికలో వివరించారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఐదుగురు వ్యక్తులు చనిపోయినప్పటికీ వారు పని చేస్తున్నట్లు చూపించారు. మండలంలోని రెండు గ్రామ పంచాయతీల్లో మొత్తం 160 మంది ఉపాధిహామీ కూలీలు 30 రోజులపాటు పనిచేసినప్పటికీ పేమెంట్ జరిగాయి. కానీ మాస్టర్ రోల్‌లో సంతకాలు, హాజరు లేదు. రికార్డులు సక్రమంగా నిర్వహించలేదన్నారు. బండేయేర్ గ్రామపంచాయతీ పరిధిలో సుమారు రెండు లక్షల పనుల సంబంధించిన తనిఖీ బృందానికి చూపించలేదు. దీనిపై అధికారుల స్పందన కూడ లేదు. కార్యక్రమంలో జైనూర్‌మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మేత విశ్వనాథ్‌రావు, డీఆర్‌డీఏ పీడీ దత్తరావు, ఎంపీడీవో కృష్ణారావు, అధికారులు, తనిఖీ బృందాలు పాల్గొన్నారు.

వృత్తి విద్య శిక్షణ పొందిన వారికి పరీక్షలు

రెబ్బెన, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): వృత్తి విద్య శిక్షణ పొందిన మహిళలకు సోమవారం గోలేటిలోని సీఈఆర్ క్లబ్ మాదారం కమ్యూనిటీ హాల్‌లో ఖాదీ గ్రామోద్యోగ్ ఆధ్వర్యంలో రాత పరీక్షలు నిర్వహించారు. పరీక్ష కేంద్రానికి ఎస్ఎస్ ఎస్ సమన్వయ కర్త హైదరాబాద్ డీఎస్ శివ కుమార్ సందర్శించారు. కార్యక్రమంలో సీనియర్ పర్సనల్ అధికారి ప్రశాంత్, ఎస్ఎస్ఎస్ ఏరియా కో ఆర్డినేటర్ అంజయ్య, శిక్షకులు శ్రీదేవి, రూప, శైలజ, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

రేపు వృత్తి శిక్షణ పరీక్షలు

శ్రీరాంపూర్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో వివిధ వృత్తి శిక్షణ కోర్సులు నేర్చుకున్న మహిళలకు ఈ నెల 10వ తేదీన పరీక్షలు నిర్వహించనున్నట్లు డీజీఎం(పర్సనల్) అనిల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఖాదీ గ్రామోద్యోగ్ ఆధ్వర్యంలో నస్పూర్ సెంటర్‌లో ఉదయం 10 గంటలకు, శ్రీరాంపూర్ సెంటర్‌లో ఉదయం 11 గంటలకు నిర్వహించే పరీక్షలకు మహిళలు తప్పక హాజరు కావాలని ఆయన కోరారు.

సులభ్ ఇంటర్నేషనల్ సంస్థపై ఫిర్యాదు

శ్రీరాంపూర్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ఈఎస్‌ఐ, ఈపీఎఫ్, బోనస్ అమలుచేయడం లేదని లేదంటూ సులభ్ ఇంటర్నేషనల్ సంస్థపై ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేసినట్లు సులభ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డి బ్రహ్మానందం పేర్కొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పదేళ్లుగా పోరాడుతున్నా ఈఎస్ఐ, ఈపీఎఫ్, బోనస్ అమలు చేయడంలో సులభ్ సంస్థ వెనకడుగు వేస్తోందన్నారు. చట్టప్రకారం రావాల్సిన హక్కులను ఇప్పించాలని హైదరాబాద్‌లోని ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఇన్‌చార్జి నేనావత్ రాంబాబుకు ఫిర్యాదు అందజేశారు. కార్యక్రమంలో సులభ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం వెంకన్న, నాయకుడు సంజీవ్ పాల్గొన్నారు.

కార్మికులకు 35 శాతం లాభాల వాటా చెల్లించాలి

ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య



కాసిపేట గనిపై మాట్లాడుతున్న వాసిరెడ్డి సీతారామయ్య

కాసిపేట, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): సింగరేణి కార్మికులకు లాభాల వాటా 35 శాతం చెల్లించాలని ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య డిమాండ్ చేశారు సోమవారం కాసిపేట 1వ గనిపై నిర్వహించిన గేట్‌మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ ఏడాది సింగరేణికి వచ్చిన లాభాల వాటా నుంచి 35 శాతం వాటా చెల్లించాలన్నారు. అలాగే అర్హులైన కార్మికులందరికీ సొంతింటి పథకం అమలు చేసేలా సింగరేణి యాజమాన్యంతో మాట్లాడామన్నారు. అక్టోబరు 2న గాంధీ జయంతితో పాటు దసరా వస్తుందని, దీని వల్ల కార్మికులు పండగను ఉత్సాహంగా జరుపుకోలేకపోతారని కాబట్టి 3వ తేదీన దసరా సెలవు ఇవ్వాలని కోరారు. డిస్మిస్ అయిన ఉద్యోగులకు ఐదు సంవత్సరాల్లో వంద మాస్టర్లు ఉంటే తిరిగి ఉద్యోగం ఇవ్వడానికి యాజమాన్యం ఒప్పుకుందన్నారు. సింగరేణిలో ఖాళీగా ఉన్న క్లర్కు పోస్టులు, పారా మెడికల్ సిబ్బంది పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. కాసిపేట గనిలో సేఫ్టీ మెటీరియల్‌ను కార్మికులకు అందించాలని, రెస్ట్‌హాల్స్ ఏర్పాటు చేయాలని, లాకర్ బాక్సులు ఇవ్వాలని కోరారు. క్వార్టర్లకు మరమ్మత్తులు చేయించాలని, తాగునీరు సౌకర్యం మెరుగు పర్చాలన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తమ యూనియన్ కృషి చేస్తుందన్నారు. ఈ నెల 12న సీఎండీ లెవెల్‌లో సమావేశం జరగనుందని, ఇందులో అధికారుల దృష్టికి సమస్యలను తీసుకువెళ్తామన్నారు. ఈ సమావేశంలో కేంద్ర కమిటీ కార్యదర్శి ఎండీ అక్బరలీ, బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, బ్రాంచ్ ఇన్‌చార్జీ చిప్ప నర్సయ్య, మందమర్రి కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, పిట్ కార్యదర్శి మీనుగు లక్ష్మీనారాయణ, నాగేశ్వర్‌రావు, రాజేందర్, లింగయ్య , రఘురాం, ఆడె రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

40 శాతం లాభాల వాటా అందించాలి

శ్రీరాంపూర్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): కార్మికులకు 40 శాతం లాభాల వాటా అందించాలని టీఎస్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి టి. మణిరామ్‌సింగ్ పేర్కొన్నారు. నస్పూర్-శ్రీరాంపూర్ ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. ఉత్పత్తిలో మేటిగా ఉన్న సింగరేణి సంస్థ లాభాల వాటాపై ఎందుకు నోరు మెదపడం లేదని ఆయన ప్రశ్నించారు. నూతన ట్రాన్స్‌ఫర్ పాలసీ రద్దు చేయాలని, సొంతింటి పథకం అమలు చేయాలని, కొత్త బొగ్గు గనులు ప్రారంభించాలని, కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో టీడీపీ పెద్దపల్లి పార్లమెంట్ నియోకవర్గ ప్రధాన కార్యదర్శి తలారి రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుల సుధాకర్, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి తిరుపతి, నాయకులు రాజయ్య, సులేమాన్, శ్రీనివాస్, సదానందం, తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌ఆర్‌పీ-3 గనిలో వసతులు కల్పించాలి

శ్రీరాంపూర్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): ఎస్ఆర్‌పీ 3 గనిలో వసతులు కల్పించాలని టీబీజీకేఎస్ నాయకులు పేర్కొన్నారు. ఏరియా ఉపాధ్యక్షుడు బండి రమేష్ ఆధ్వర్యంలో గనిని సందర్శించి కార్మికుల సమస్యలు తెలుసుకున్నారు. హెల్మెట్లు, బూట్లు, గ్లౌజుల కొరత ఉందని, పనిముట్లు కాలం చెల్లినవి అందిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే అన్ని రకాల ఉద్యోగులకు సరిపోయే కప్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. మైనింగ్ సిబ్బందిని పెంచాలని కోరారు. సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని హైదరాబాద్‌లో కాకుండా కార్మికులకు అందుబాటులో ఉండేలా వరంగల్, హన్మకొండ, కరీంనగర్ ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏరియా మాజీ ఉపాధ్యక్షుడు పెట్టం లక్ష్మణ్, నాయకులు పొగాకు రమేష్, అన్వేష్ రెడ్డి, సాదుల భాస్కర్, ఉత్తేజ్ రెడ్డి, బుస్సా రమేష్, రాజు నాయక్, పిట్ కార్యదర్శి వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

భూగర్భ గనులను కాపాడుకుందాం



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీరాంపూర్ జీఎం శ్రీనివాస్

శ్రీరాంపూర్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): కలిసి పని చేసి భూగర్భ గనులను కాపాడుకోవాలని శ్రీరాంపూర్ ఏరియా జీఎం ఎం శ్రీనివాస్ పేర్కొన్నారు. ఎస్ఆర్‌పీ 3, 3ఏ గని అధికారులు, సూపర్‌వైజర్లతో కలిసి ఆయన ఉత్పత్తి, ఉత్పాదకతపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈ ఆర్థిక సంవత్సరం ఎస్ఆర్‌పీ 3, 3ఏ గని నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యం 3.4 లక్షల టన్నులు అని, లక్ష్యం చేరేందుకు ప్రతి ఉద్యోగి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రూప్ ఏజెంట్ రవి కుమార్, గని మేనేజర్ వెంకట్రావు, రక్షణాధికారి మహేందర్, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

రక్షణలో ఎల్లప్పుడూ ముందుండాలి

రక్షణలో ఎల్లప్పుడూ ముందుండాలని శ్రీరాంపూర్ ఏరియా జీఎం ఎం శ్రీనివాస్ అన్నారు. అనంతరం ఆయన మాట్లాడు తూ, ఫస్ట్ ఎయిడ్ విభాగంలో మొదటి బహుమతి, పర్యావరణ విభాగంలో రెండో బహుమతి, ఓవరాల్‌గా రెండో బహుమతి సాధించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఓసీపీ పీవో వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ సహాయ కార్యదర్శి ఎం కొమురయ్య, గని మేనేజర్ శ్రీనివాస్, ప్రాజెక్ట్ ఇంజనీర్ నాగరాజు, రక్షణాధికారి శ్రీధర్‌రావు, ఏఐటీయూసీ సంయుక్తకార్యదర్శి చంద్రమోహన్ ఉన్నారు.

ఉత్పత్తి, ఉత్పాదకత పెంపునకు కృషి చేయాలి

జైపూర్: బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుదలకు కృషిచేయాలని శ్రీరాంపూర్ ఏరియా జీఎం శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం ఐకే1ఏ భూగర్భ గని అధికారులు, సూపర్ వైజర్‌లతో బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుపై సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఇందారం ఓసీపీ అధికారి వెంకటేశ్వర్‌రెడ్డి, గని మేనేజర్లు నాగయ్య, కోటయ్య, ప్రాజెక్టు ఇంజనీర్ రామకృష్ణరావు, పిట్ ఇంజనీర్ మల్లేష్, రక్షనాధికారి అనిల్ తదితరులు పాల్గొన్నారు.



లాభాల వాటా చెల్లింపునకు 15న ధర్నా

శ్రీరాంపూర్, సెప్టెంబర్ 8 (ఆంధ్రజ్యోతి): లాభాల వాటా చెల్లింపునకు ఈ నెల 15వ తేదీన ధర్నా చేపట్టనున్నట్లు సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి అన్నారు. ఆర్కే 5 గనిపై నిర్వహించిన గేట్ మీటింగ్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 35 శాతం లాభాల వాటా చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 15వ తేదీన అన్ని జీఎం కార్యాలయాల ఎదుట ధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ ధర్నాను కార్మికులు విజయవంతం చేయాలని కోరారు. సొంతింటి పథకం అమలుపై ఈ నెల 11, 12 తేదీల్లో సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అభిప్రాయ సేకరణలో భాగంగా నమూనా ఓటింగ్‌లో పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్షుడు గుల్ల బలాజీ, నాయకులు వెంగళ శ్రీనివాస్, మిడివెల్లి శ్రీనివాస్, పిట్ కార్యదర్శి చిగురు లక్ష్మణ్ పాల్గొన్నారు.

కార్మిక సంఘాలు సంస్థ అభివృద్ధికి సహకరించాలి

మందమర్రిటౌన్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): సింగరేణి సంస్థ అభివృద్ధికి కార్మిక సంఘాలు సహకరించాలని మందమర్రి ఈఎం రాధాకిష్ణ తెలిపారు. సోమవారం ఐఎన్‌టీయుసీ నాయకులు జీఎంను కలిసి పలు సమస్యలు విన్నవించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం యాజమాన్యం ఎప్పుడు ముందుంటుందని అన్నారు. అదేవిధంగా సంఘాల నాయకులు పారిశ్రామిక సంబంధాలను దృష్టిలో పెట్టుకొని ముందుకు సాగాలన్నారు. ఉద్యోగులకు నాణ్యమైన పరికరాలు అందిస్తామని పేర్కొన్నారు ఈ సందర్భంగా ఐఎన్‌టీయుసీ నాయకులు శాలువాతో జీఎంను సన్మానించారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయుసీ ఏరియా కేంద్ర కమిటీ నాయకులు దేవి భూమయ్య, రాంటెంకి నరేందర్, వై సత్యనారాయణ, జగన్నాథచారి, అర్లకొండ అంజనేయులు, చంద్రశేకర్, తిరుపతి, సాంబయ్య పాల్గొన్నారు.

10, 11 తేదీల్లో జోనల్ మైన్స్‌రెస్క్యూ పోటీలు

యైటింక్లయిన్‌కాలనీ, సెప్టెంబరు 8(ఆంధ్రజ్యోతి): ఈనెల 10, 11 తేదీల్లో 54వ రెస్క్యూ జోనల్ స్థాయి పోటీలను నిర్వహించనున్నట్టు రెస్క్యూ జీఎం శ్రీనివాసరెడ్డి తెలిపారు. సోమవారం రెస్క్యూస్టేషన్ ఆవరణలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రెండురోజుల పాటు జరిగే ఈపోటీల్లో సింగరేణి వ్యాప్తంగా ఎనిమిది జట్లు పాల్గొననున్నట్టు తెలిపారు. ఏడు విభాగాల్లో విభాగాల్లో పోటీలను రెస్క్యూ స్టేషన్‌తో పాటు జీడీకే 7ఎల్ఈపీ గనిలో నిర్వహించనున్నట్టు శ్రీనివాసరెడ్డి తెలిపారు. రెస్క్యూ రికవరీ, ఫ్రెష్ ఎయిర్ బేస్, కెప్టెన్ రిపోర్ట్స్ పోటీలు 7ఎల్ఈపీ గనిలో ఉంటాయని, రెస్క్యూ స్టేషన్ ఆవరణలో రెస్క్యూ రిలే, ఫస్ట్ ఎయిడ్, థియరీ, డ్రిల్ అండ్ పరేడ్ అంశాలపై పోటీలు ఉంటాయని జీఎం తెలిపారు. ఆర్జీ-1, శ్రీరాంపూర్, భూపాలపల్లిలు ఒక్కొక్క టీంగా, ఆర్జీ-2,3,అడ్రియాల ఒక టీంగా, మందమర్రి, బెల్లంపల్లి ఒక టీంగా, కొత్తగూడెం, మణుగూరు, ఇల్లందు ఒక టీంగా పోటీల్లో పాల్గొననున్నట్టు శ్రీనివాసరెడ్డి తెలిపారు. మొదటి సారిగా రెస్క్యూ పోటీల్లో రెండు మహిళా జట్లు పాల్గొననున్నట్టు తెలిపారు. సమావేశంలో ఆర్జీ-2 ఎస్వోటూ జీఎం రాముడు, రెస్క్యూ సూపరెండెంట్ రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

విజృంభిస్తున్న జ్వరాలు..

- కిటకిటలాడుతున్న ఆసుపత్రులు
- రోజుకు వందల సంఖ్యలో ఓపీలు
- ఏరియా ఆస్పత్రిలో సరిపడా వైద్యులు లేక తప్పని ఇబ్బందులు



ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులు

బెల్లంపల్లి, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నాయి. జనం డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్‌తో పాటు వైరల్‌ఫీవర్ల బారిన పడుతున్నారు. రోజు రోజుకూ జ్వరాల బారిన పడినవారి సంఖ్య పెరుగుతుంది. దీంతో విరేచనాలు వాంతులు, జలుబు, ఒళ్లునొప్పులు, దగ్గు వేధిస్తుండడంతో ప్రభుత్వఆసుత్రులు కిటకిటలాడుతున్నాయి. ప్రతిరోజు వందలసంఖ్యలో ఆసుపత్రికి వస్తున్నారు. వంద పడకల ఏరియా ఆసుపత్రిలో సరిపడా వైద్యులు, సిబ్బంది లేకపోవడంతో రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

పెరుగుతున్న ఓపీల సంఖ్య...

పట్టణంలోని వందపడకల ఏరియా ఆసుపత్రిలో రెండు నెలలుగా రోజుకు 600మందికిపైగా ఓపీలు నమోదు అవుతున్నాయి. వీటిలో ఎక్కువగా వైరల్ ఫీవర్‌తో పాటు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, డయేరియా, సాధారణ జ్వరాలతో చేరుతున్నారు. ఆసుపత్రిలో వందపడకల సామర్థ్యం ఉన్నప్పటికీ ప్రతి రోజు రోగులు అధిక సంఖ్యలో వస్తుండడంతో ఆసుపత్రిలో రోగులకు బెడ్లు సరిపోవడం లేదు. రెండు నెలల వ్యవధిలో టైఫాయిడ్ 48, డెంగ్యూ 1, మలేరియా 6, డయేరియా 26తో పాటు ప్రతిరోజు సాధారణ జ్వరాల బారినపడే వారు వందకుపైగాన ఉంటున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు అర్బన్ హెల్త్ సెంటర్లు, పల్లె దవాఖానాలతో సైత జ్వర బాధితుల సంఖ్య రోజు రోజుకూ పెరుగుతుంది.

సరిపడా వైద్యులు లేక రోగుల ఇబ్బందులు...

గతంలో 30 పడకల ఆసుపత్రిగా ఉన్న ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వందపడకల ఏరియా ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేశారు. అప్‌గ్రేడ్ చేసి ఏళ్లుగడుస్తున్నప్పటికీ నేటి వరకు పూర్తిస్థాయి వైద్యులను నియమించలేదు. గతంలో ఉన్న 30 పడకలకు సపరిడే సిబ్బందితోనే రోగులకు వైద్యం అందిస్తున్నారు.

పూర్తిస్థాయిలో వైద్యులను నియమిం చాలని ఏళ్లనాటి నుంచి ప్రజలు విన్నవించుకున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదు. ప్రస్తుతం వందపకల ఆసుపత్రిలో కేవలం 8మంది వైద్యులుమాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. ఇందులో ఇద్దరు వైద్యులు డిప్యూటేషన్‌పై విధులు నిర్వహిస్తున్నారు. వందపడకల ఏరియా ఆసుపత్రిలో రోగులకు పూర్తిస్థాయిలో వైద్యం అందించాలంటే మరో 30 మంది వైద్యులు 70మంది వైద్యసిబ్బంది అవసరమని ఉన్నతాధికారులకు నివేదికలు పంపించినట్లు విధులు నిర్వహిస్తున్న వైద్యులు చెబుతున్నారు. పెద్ద ఎత్తున వైద్య సిబ్బంది ఖాళీగా ఉండడంతో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



వందపడకల ఆసుపత్రిలో ఓపీ కోసం బారులుతీరిన రోగులు

కుమరంభీం ఆసిఫాబాద్ జిల్లా నుంచి రోగుల తాకిడి...

పట్టణంలోని ఏరియా ఆసుపత్రికి ప్రతిరోజు పదులసంఖ్యలో కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంనుంచే కాకుండా సిర్పూర్, కాగజ్‌నగర్, దహెగాం, వాంకిడి, రెబ్బెన, మండలాల్లోని ప్రజ లు ప్రతిరోజు పదుల సంఖ్యలో వస్తున్నారు. బెల్లంపల్లి నియోజకవర్గంలోని ప్రజలేకాకుండా ఇతర జిల్లాలోని ప్రజలు వివిధ వైద్యసేవలకోసం పెద్దఎత్తున ఆసుపత్రికి వస్తుండడంతో రోగుల తాకిడి పెరిగింది. దీంతో ఆసుపత్రిలో ఓపీ, వివిధ పరీక్షలుచేసే చోట అధికంగా రద్దీ ఉండడంతో గంటలకొద్ది నిరీక్షించాల్సి వస్తోంది. కొందరుచేసే దేమిలేక జ్వరంతో బాధపడుతూ ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్తున్నారు. బాధితుల నుంచి ప్రైవేటు ఆసుపత్రులవారు డెంగ్యూ ఇతర పరీక్షలతో వేలాది రూపాయలు దండుకుంటున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. డెంగ్యూపరీక్షలు మాత్రం ప్రభుత్వ ఆసుపత్రిలో చేస్తారు. ఎలీసాపరీక్షద్వారానే డెంగ్యూనిర్ధారణ చేయాల్సి ఉంటుంది కానీ ప్రైవేటు ఆసుపత్రులు ధనార్జనే ధ్యేయంగా డెంగ్యూపేరుతో అవసరంలేని పరీక్షలు చేసి ప్రజలనుంచి డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఏదేమైన వందపడకల ఏరియాఆసుపత్రిలో పూర్తిస్థాయిలో వైద్యులను నియమిస్తే మెరుగైన వైద్య సేవలు పూర్తిస్థాయిలో అందుతాయి.

వైద్య సిబ్బంది భర్తీపై ఉన్నతాధికారులకు నివేదించాం..

- ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రవి కుమార్



ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్యులు, వైద్య సిబ్బంది విషయంపై ఉన్నతాధికారులకు నివేదించాం. ప్రస్తుతం ఉన్న వైద్య సిబ్బందితో ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నాం. ప్రస్తుతం సీజనల్ వ్యాధుల దృష్ట్యా ఎక్కువ మంది ఆసుపత్రికి వస్తున్నారు. ప్రతీ రోజు వందల సంఖ్యలో రోగులకు ఇతర ప్రాంతాల నుంచి ఆసుపత్రికి వస్తున్నారు. సీజనల్ వ్యాధు లను నివారించాలంటే ప్రతీ ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలి. ఇంటిపరిసర ప్రాంతాల్లో నీటి నిల్వలు ఉంచరాదు. కిటికీలు, తలుపులకు దోమతెరలు ఉంచుకోవాలి. ఆకస్మికంగా తీవ్ర జ్వరం, తలనొప్పి, కండరాల నొప్పి, కీళ్లనొప్పులు చర్మంపై దద్దుర్లు వస్తే వైద్యులను సంప్రదిం చాలి. ఆసుపత్రిలో జ్వర పీడితులను గుర్తించి వెంటనే పరీక్షలు నిర్వహిస్తున్నాం. జ్వరాలు ఇతర వ్యాధులకు సంబంధించి మందులను పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచాం.

స్థానిక సంస్థల్లో బీజేపీదే విజయం

జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్‌గౌడ్



మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్‌గౌడ్

నెన్నెల, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ విజయం సాధిస్తుందని జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంటేశ్వర్ గౌడ్ ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామీణాభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోది ప్రవేశ పెట్టిన పథకాలే తమ పార్టీని గెలిపిస్తాయన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు అంగళి శేఖర్ అధ్యక్షతన నెన్నెల, కన్నెపల్లి, భీమిని మండలాల నాయకులు, కార్యకర్తలతో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశాన్ని సోమవారం నందులపల్లిలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న వెంకటేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సవరించిన జీఎస్టీ ప్రయోజనాలు త్వరలోనే సామాన్య ప్రజలకు చేరుతాయన్నారు. నాయకులు, కార్యకర్తలు స్థానిక సంస్థల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. ఆవడం గ్రామానికి చెందిన సంతోషం రామ్‌చందర్, చిత్తాపూర్‌కు చెందిన జంబి లస్మయ్య, కర్జీకి చెందిన అన్నారపు తిరుపతి బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజీ, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్‌రావు, భీమిని, కన్నెపల్లి మండలాల అధ్యక్షులు కొంక సత్యనారాయణ, మైదం ఆశన్న, నాయకులు ఉదయశ్రీ, సంతోష్, శైలెందర్‌సింగ్, నల్ల రాజేందర్, మూడు మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా అక్షరాస్యతా దినోత్సవం



ఇందారంలో ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

జైపూర్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : చదువుకుంటేనే భవిష్యత్ బాగుంటుందని ఎంఈవో శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం ఇందారం గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రపంచ అక్షరాస్యత దినోత్సవ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. కుటుంబంలోని అందరు చదువుకుంటే ఆ కుటుంబం ఉన్నత స్థాయికి చేరు కుంటుందన్నారు. చదువుకు వయస్సుతో నిమిత్తం లేదన్నారు. ప్రతి ఒక్కరు చదువు కోవాలన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులకు చదువు నేర్పించాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుమన్, ఉపాధ్యాయులు విజయలక్ష్మీ, సత్తిరెడ్డి, మంజుల, సహదేవ్, రవీందర్, పద్మ పాల్గొన్నారు.

దండేపల్లి: దండేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలతో పాటు మండలంలోని లింగాపూర్ ప్రభుత్వ మోడల్ స్కూల్ ఆధ్వర్యంలో అక్షరాస్యత దినోత్సవంను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆయా పాఠశాలల విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాఠవాల ప్రదానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడేనా..?

(5వ పేజీ తరువాయి)

కేవలం ఇందిరమ్మ ఇళ్ల అవసరాలకు మాత్రమే వినియోగిం చాల్సి ఉంది. అదికూడా దండేపల్లి మండల పరిధిలో మాత్రమే లబ్ధిదారులకు అందజేయాలి. ఈ విషయం మైనింగ్ శాఖ జారీ చేసిన ప్రొసీడింగులోనే పేర్కొనడం గమనార్హం. అలా ఇందిరమ్మ ఇళ్ల పేరుతో అనుమతులు పొందిన కాంట్రాక్టర్లు గుట్టలో తవ్విన మట్టిని మండల పరిధులు దాటి ఇతర ప్రాంతాలకు తరలిస్తూ పెద్ద మొత్తంలో సొమ్ము చేసుకుంటున్నట్లు తెలుస్తోంది.

కాంట్రాక్టర్ల వైఖరి కారణంగా గుట్ట కరిగిపోతుండగా, ఇతర ప్రాంతాలకు అక్రమంగా తరిలిస్తున్న మట్టి రూపేణా ప్రభుత్వ ఖజానాకు భారీ గండి పడుతోంది. అలా మట్టి తరలింపుతో వచ్చిన సొమ్ము కాంట్రాక్టర్ల జేబుల్లోకి వెళ తున్నట్లు తెలుస్తోంది.

గ్రామస్థుల ఆందోళన..

వందురుగూడలో అనుమతుల పేరిట మొరం, మట్టి తవ్వకాలు జరుపుతున్న కాంట్రాక్టర్లు భారీ వాహనాలు ఉపయోగిస్తూ వాటిని తరలిస్తున్నారు. దీంతో రోడ్డంతా గుంతలుగా మారి, బురదమయం అవుతుందని వందురుగూడ గ్రామస్థులు ఆందోళనలకు పూనుకుంటున్నారు. భారీ వాహనాల రాకపోకల కారణంగా ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డంతా కాలినడకన కూడా నడవలేని స్థితికి చేరుకుంది. దీంతో గ్రామస్థులు వాహనాలను అడ్డుకొని నిరసన తెలిపారు. రెండు మూడు రోజులపాటు తవ్వకాలు నిలిపివేసిన కాంట్రాక్టర్లు ఇటీవల మళ్లీ ప్రారంభించారు. గ్రామస్థులు మళ్లీ ఆందోళనకు దిగారు. అధికారులకు మొరపెట్టుకున్నా, పట్టించుకోవడం లేదనే అభిప్రాయాలున్నాయి. అధికారులు స్పందించి తవ్వకాలను నిలిపివేయాలని కోరుతున్నారు.

విద్యార్థుల భవిష్యత్‌కు ఉపాధ్యాయుడే మార్గదర్శి

మంచిర్యాల కలెక్టరేట్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులకు గుణాత్మకంగా విద్యను అందించి మంచి భవిష్యత్‌ను రూపొందించడంలో ఉపాధ్యాయుడు మార్గదర్శిగా పనిచేయాలని కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ చంద్రయ్య, డీఈవో యాదయ్యలతో కలిసి ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు అందించారు. అనంతరం రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని సన్మానించి 71 మంది ఉపాధ్యాయులకు పురస్కారాలు అందిం చారు.

కోటపల్లి : మండల కేంద్రంలోని ఎంఆర్‌సీ కార్యాలయంలో సోమవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల వ్యాప్తంగా ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి వారిని సత్కరించారు. కోటపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన కరీం, పారుపెల్లి ఉన్నత పాఠశాలకు పొగాకు వెంకటేశ్వర్లు, ప్రకాష్, అన్నారం పాఠశాల ఉపాధ్యాయుడు అంజన్‌కుమార్, మరో మహిళా ఉపాధ్యాయురాలు పోసక్కను సత్కరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రామవేంద్రరావు, ఎంపీడీవో నాగేశ్వర్‌రెడ్డి, ఎంఈవో మొగిలి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు కృష్ణమూర్తి, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కొట్టె శంకర్, ప్రధాన కార్యదర్శి బిల్లా తిరుపతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జన్నారం: మండలంలోని కిష్టాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో పని చేస్తున్న దాముక కమలాకర్‌కు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా సీఎం చేతుల మీదుగా అవార్డు అందుకోవడంతో ఆయన తల్లిదండ్రులను సన్మానించగా అ నంతరం మండల విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయుడు దాముక కమలాకర్ దంపతులిద్దరిని సన్మానించారు. విశ్వబ్రాహ్మణ సంఘం బండోజీ లక్ష్మీ నర్సయ్య ఆ సంఘం సభ్యులు రవి, రాజుతో పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడుగా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డును అందుకున్న సుమలత ఉపాధ్యాయులను శ్రీక్రిష్ణవేణి పాఠశాల కరస్పాండెంట్ కస్తూరి సతీష్ సన్మానించారు.



ఉత్తమ ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్

అభ్యంతరాలుంటే చెప్పండి

కాసిపేట, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : రెండవ సాధారణ ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల డ్రాఫ్ట్ ఓటరు జాబితాపై అభ్యంత రాలుంటే చెప్పాలని ఎంపీడీవో సత్యనారాయణసింగ్ కోరారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు.

ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల డ్రాఫ్ట్ ఫోటో ఓటరు జాబితాతో పాటు డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాల జాబితాను విడుదల చేశామన్నారు. వీటిపై అభ్యంతరాలుంటే చెప్పాలన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మైదం రమేష్, సీపీఐ పార్టీ మండల కార్యదర్శి దాగం మల్లేష్, జాడి పోశం, బీఆర్ఎస్ పట్టణా ధ్యక్షుడు అగ్గి సత్తయ్య, టీడీపీ అధ్యక్షుడు చిన్న భీమయ్య, ఎంపీవో షేక్ సప్దర్ ఆలీ, సీనియర్ సహాయకులు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

భీమిని : ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితాపై మండల రాజకీయ పార్టీ నాయకులతో ఎంపీడీవో గంగామోహన్ సమావేశం నిర్వహించారు. ఓటర్ల జాబి తాలు, పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాలు స్వీక రించారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ గోపతి రవీందర్, నాయకులు గాధం లక్ష్మీనారాయణ, కొంక సత్యనారాయణ, పనాస ప్రసాద్, పోతురాజుల శంకర్, పొట్లపల్లి శేఖర్, సింగతి రామన్న ఉన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన



శిబిరంలో వైద్య సేవలు అందిస్తున్న ఫిజియోథెరపీ వైద్యులు

లక్షెట్టిపేట, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రపంచ ఫిజియోథెరపీడేను పురస్కరించుకుని సోమవారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసారు. ఈసందర్భంగా ఆసుపత్రికి వచ్చిన రోగులకు వైద్యులు ఫిజోథెరపీ వైద్యం చేసి పలు సలహాలు, సూచనలు అందజేసారు. ఈసందర్భంగా మంచిర్యాల జిల్లా ఐఏపీ కన్వీనర్ డాక్టర్ ఆకుల అజయ్‌కుమార్ మాట్లాడుతూ నొప్పులు, వివిధ పట్లకు అదే విధంగా ఎముకలు, నరాల ఆపరేషన్ తర్వాత ప్రతీ ఒక్కరికి ఫీజియోథెరపీ తప్పకుండా అవసరం ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ ఆకుల శ్రీనివాస్, జిల్లా ఐఏపీ సెక్రటరీ డాక్టర్ కుమారస్వామి, ఐఏపీ ట్రెజరర్ డాక్టర్ దివ్యారాణి, ఫీజియోథెరపీ వైద్యులు, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు సురేష్, కృష్ణ, పవిత్ర, స్రవంతితో పాటు కాంగ్రెస్‌పార్టీ ముఖ్య నాయకులు ఎండి ఆరీఫ్, పింగిళి రమేష్, బొప్పు సుమన్, చింత అశోక్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



పోటీలకు ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థులు

కాసిపేట, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు కాసిపేట మోడల్ స్కూల్ విద్యార్థి జక్కుల అశ్విన్ ఎంపికైనట్లు ప్రిన్సిపల్ అబ్దుల్ కలీల్ తెలిపారు. ఈ నెల 7న అండర్ 14 విభాగంలో ఉమ్మడి జిల్లా 44వ సబ్ జూనియర్ బాల బాలికల బాల్ బ్యాడ్మింటన్ పోటీలను గోలేటిలో నిర్వహించగా అశ్విన్‌ప్రతిభ కనబర్చిన రాష్ట్ర పోటీలకు ఎంపికయ్యాడన్నారు. జనగామ జిల్లా కూనూరులో జరిగే రాష్ట్ర పోటీల్లో పాల్గొంటాడని తెలిపారు.

కరాటే పోటీల్లో బంగారు పతకాలు

ఉమ్మడి జిల్లా కుంగ్‌ఫూ అసోసియేషన్ ఆధ్వర్యంలో మందమర్రిలో ఇటీవల జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి రెండవ ఓపెన్ కుంగ్‌ఫూ కరాటే పోటీల్లో మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబర్చి పతకాలు సాధించారు. అశ్విత, సేహా, మనస్విని బంగారు పతకాలు సాధించగా సింధు, కీర్తన, అక్షర, లౌక్యశ్రీ రజత పతకం సాధించారు. విద్యార్థులను కరాటే మాస్టర్, ఉపాధ్యాయులు అభినందించారు.

అనారోగ్యంతో ప్రభుత్వ ఉపాధ్యాయుడి మృతి

కాసిపేట, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని తిరుమలాపూర్ టీడబ్ల్యూటీఎస్ పాఠశాల ఉపాధ్యాయుడు మడావి వాసుదేవ్ (57) అనారోగ్యంతో సోమవారం ఆసుపత్రిలో చికిత్సపొందుతూ మృతి చెందాడు. వాసుదేవ్ కొంత కాలంగా కిడ్నీ సమస్యలతో బాధపడుతున్నాడు. పరిస్థితి విషమించడంతో మంచిర్యాల ఆసుపత్రికి తరలించగా మృతిచెందినట్లు కుటుంబీకులు తెలిపారు.

ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక

చెన్నూరు, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాలజిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా చెన్నూరు రైజింగ్ సన్ పాఠశాలకు చెందిన వెయ్యికండ్ల రవికిరణ్ ఎంపికయ్యారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయులను కలెక్టర్ కుమార్ దీపక్, డీఈవో యాదయ్యలు ఎంపిక చేశారు. ఈ జాబితాలో రవికిరణ్‌కు చోటు దక్కింది. జిల్లా అధికారుల చేతుల మీదుగా సోమవారం రవి కిరణ్ అవార్డు అందుకున్నారు. ఆయనను ఎంఈవో దత్తుకుమార్, కరెస్పాండెంట్ ఖాజాకంరొద్దీన్ అభినందించారు.

సబ్సిడీ సాగు యంత్రాల కోసం దరఖాస్తుల ఆహ్వానం

నెన్నెల, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : వ్యవసాయ యంత్రీకరణ (స్మామ్) పథకంలో 40 నుంచి 50 శాతం సబ్సిడీపై అందజేసే సాగు యంత్రాలు, పనిముట్ల కోసం రైతులు దరఖాస్తు చేసుకోవాలని నెన్నెల మండల వ్యవసాయ అధికారి పుష్పాల సృజన కోరారు. మండలానికి 143 బ్యాటరీ స్ప్రేయర్లు, 25 పవర్ స్ప్రేయర్లు, 9 రోటోవేటర్లు, 2 సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్స్, 8 ట్రాక్టర్ అనుబంధ పనిముట్లు, బండ్ ఫార్మర్, పవర్ వీడర్, బ్రష్ కట్టర్ ఒక్కో యూనిట్ చొప్పున మంజూరయ్యాయని చెప్పారు. అర్హులైన రైతులు ఈ నెల 12 లోగా దరఖాస్తు చేసుకోవాలని ఏవో కోరారు.

తాండూర్ : మండలంలోని రైతులకు 40 శాతం సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాధియారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పనిముట్లు కావాల్సిన రైతులు పట్టాపాస్‌బుక్, ఆధార్‌కార్డు జిరాక్స్‌లతో సంప్రదించాలన్నారు.

మందమర్రిరూరల్ : మండలంలోని రైతులకు రాయితీపై వ్యవసాయ పరికరాలు అందిస్తున్నట్లు మండల వ్యవసాయాధికారిణి కిరణ్మయి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరికరాలు కావాల్సిన వారు వ్యవసాయా కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

టీబీ వైద్య శిబిరం

లక్షెట్టిపేట: లక్షెట్టిపేట మండలంలోని గుల్లకోట గ్రామంలో వెంకట్రావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం టీబీ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసారు. ఈశిబిరంలో టీబి వైద్య నిర్ధారణ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసారు.

టీబీ అనుమానితులను గుర్తించి ఎక్స్‌రే నిమిత్తం లక్షెట్టిపేట ప్రభుత్వ ఆసుపత్రికి పంపించారు. ఈసందర్భంగా పీహెచ్‌సీ సూపరిండెంట్ డాక్టర్ సతీష్ మాట్లాడుతూ టీబీ రహిత దేశంగా తీర్చి దిద్దడం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు టీబి ముక్త్ భారత్ అబియాన్ కార్యక్రమం ఏర్పాటు చేసిందని అందులో భాగంగా ప్రతీ గ్రామంలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తామన్నారు.

ఈకార్యక్రమంలో టీబీ సూపర్‌వైజర్ సురేష్, హెల్త్ సూపర్‌వైజర్ మార్త, ఎంఎల్‌హెచ్‌పీ నవ్య, హెల్త్ అసిస్టెంట్లు గఫూర్, ఇసాక్, అహ్మద్, ఎఎన్ఎం ఇందు ప్రియతో పాటు ఆశా కార్యకర్తలు ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

హిందూ వాహిని కమిటీ ఎన్నిక

జన్నారం, సెప్టెంబరు8 (ఆంధ్రజ్యోతి): జన్నారం మండలం కమిటీని మండల కేంద్రంలో సోమవారం జిల్లా సహ సంయోజక్ గణేష్, శ్రీధర్ ఆధ్వర్యంలో కమిటీని ఎన్నుకున్నారు. మండల సంయోజక్ రంగు రాకేశ్ గౌడ్, కస్తులపురి నరేశ్, మండల యువ సంయోజక్ ఆవుల అఖిల్, గొల్లపల్లి దేవేందర్, సభ్యులుగా శ్రావణ్, గంగాధర్, ప్రచార సభ్యుడిగా రాజన్న, మధూకర్, సభ్యులుగా మనీష్, సంజయ్, పవన్, జగన్, మల్లేశ్‌లు పాల్గొన్నారు.

తహసీల్దార్‌గా పుష్పలత బాధ్యతల స్వీకరణ

వేమనపల్లి, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : వేమనపల్లి మండల నూతన తహసీల్దార్‌గా పుష్పలత సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంత వరకు ఇక్కడ పనిచేసిన సంధ్యారాణి నిర్మల్‌కు బదిలీ కాగా ఆసిఫాబాద్ నుంచి పుష్పలత ఇక్కడకు వచ్చారు.

ఈ సందర్భంగా తహసీల్దార్‌కు రెవెన్యూ సిబ్బంది పుష్ప గుచ్చాలు అందించి స్వాగతం పలికారు.

విజ్ఞాన శాస్త్రంపై ఆసక్తిని పెంచుకోవాలి

జైపూర్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : విజ్ఞాన శాస్త్రం పట్ల విద్యార్థులు ఆసక్తిని పెంచుకోవాలని ఎంఈవో శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం ఇందారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిజ్ఞాస సంచార విజ్ఞాన ప్రయోగశాల ఆధ్వర్యంలో సైన్స్ పట్ల విద్యార్థులకు అవగాహన కల్పిం చారు. ఆయన మాట్లాడుతూ ఎందుకు, ఏమిటి, ఎలా అనే మౌలిక ప్రశ్నలతో విజ్ఞాన శాస్త్రం అభివృద్ధి చెందుతుంద న్నారు. జీవశాస్త్రం, భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం అంశాల్లోని ప్రయోగాత్మకంగా తెలుసుకోవాలన్నారు. జిజ్ఞాస సంచార ప్రయోగశాల బోధకులు లక్ష్మణ్, సతీష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కరాటేతో ఆత్మస్థయిర్యం పెరుగుతుంది

మందమర్రిటౌన్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : కరాటే కుంగ్‌ఫూతో క్రమ శిక్షణ, ఆత్మస్థైర్యం పెరుగుతుందని ఎస్‌ఐ రాజశేఖర్ పేర్కొన్నారు. ఇటీవల కరీంనగర్ జిల్లాలో నిర్వహించిన స్టేట్ లెవల్ ఆల్‌స్టైల్స్ కుంగ్‌ఫూ కరాటే పోటీల్లో బహుమతులు సాధించిన క్రీడాకారులకు సోమవారం రాత్రి పట్టణంలోని సింగరేణి పాఠశాల మైదానంలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఎస్‌ఐ మాట్లాడుతూ చిన్నారులు గోల్డ్, కాంస్య పతకాలు సాధించడం గొప్ప విషయమన్నారు. బహుమతులు సాధించిన చిన్నారులు మిగితా వారికి ఆదర్శమన్నారు. చిన్నారులు పతకాలు సాధించేలా శిక్షణ ఇచ్చిన కరాటే మాస్టర్ కృష్ణను అభినందించారు. ముఖ్యంగా ఆడపిల్లలు కరాటే నేర్చుకోవడం ద్వారా ఎంతో ధైర్యంగా ఉండగలుగుతారన్నారు. ఈకార్యక్రమంలో కరాటే మాస్టర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



కరాటే క్రీడాకారులను అభినందిస్తున్న ఎస్‌ఐ రాజశేఖర్

కుశ్నపల్లిలో వైద్య శిబిరం

బెజ్జూరు, సెప్టెంబరు 8(ఆంధ్రజ్యోతి): మండలంలోని కుశ్నపల్లిలో సోమవారం పెంచికలపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి అర్షీన్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 25 మంది గర్భిణులు, 15మంది జ్వర పీడితులకు రక్త పరీక్షలు చేశారు. అనంతరం వారికి మందులు అందజేశారు. కార్యక్రమంలో సీహెచ్‌వో అనార్తి హాల్దర్, ఎల్‌టీ దిలీప్, ఫార్మాసిస్టు రమేష్, హెల్త్ అసిస్టెంట్ దర్మారావు ఉన్నారు.

జైనూర్: మండలంలోని మార్లావాయి బాలుర ఆశ్రమోన్నత పాఠశాలలో సోమవారం వైద్యాధికారి వెంకన్న అధ్వర్యంలో వైద్య శిబింరం నిర్వహించారు. ఈ సందర్భంగా 26 మంది విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. సీహెచ్‌వో రాజు, హెచ్‌ఎం రాంచందర్, వార్డెన్ జైవంత్‌రావ్, హెల్త్ అసిస్టెంట్ జల్పత్ పాల్గొన్నారు.

ప్రాజెక్టు మరమ్మతుల కోసం నిధుల మంజూరుకు కృషి

ఆసిఫాబాద్‌రూరల్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): కుమరంభీం ప్రాజెక్టు మరమ్మతు కోసం జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుతో మాట్లాడి నిధుల మంజూరుకు కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జీ శ్యాంనాయక్ అన్నారు. సోమవారం నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి కుమరం భీం ప్రాజెక్టును పరిశీలించారు. ప్రాజెక్టు తాత్కలిక మరమ్మతుల కోసం రూ. 40 లక్షల నిధులు మంజూరు చేసేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నిజాం, మురళీ, సోమయ్య, సుదర్శన్, దీపక్, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీ ధ్రువీకరణ పత్రాలు జారీ చేయవద్దు

జైనూర్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): లంబాడి, బంజారా, సుగాలీలకు ఎస్టీ ధ్రువీకరణ పత్రాలు జారీ చేయవద్దని రాజ్ గోండ్ సేవా సమితి మండల అధ్యక్షుడు తోడ్సం రాజేశ్వర్, తోడ్సం రాజేందర్ సోమవారం తహసీల్దార్ ఆడ బీర్షావ్‌కు వినతి పత్రం అందజేశారు. మహరాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి రాష్ట్రంలోని గిరిజన ప్రాంతానికి లంబాడ, బంజారా, సుగాలీలు వలసవచ్చి ఆదివాసుల హక్కులను కాలరాస్తున్నారన్నారు. ఆదివాసీ సంక్షేమ పరిషత్ గౌరవ అధ్యక్షుడు మేస్రాం షేకు, మార్లావాయి ఉప సార్మెడి పెందుర్ ప్రకాష్, ఉపాధ్యక్షుడు ఆత్రం యశ్వంత్‌రావ్, నాయకులు అనక రాంజీ, కనక భీంరావ్, హన్మంతు, మడావి మనోహర్, సంబు, మారుతి, తోడ్సం జంగు, గేడాం బీర్షావ్, సిర్కోండే పుండలిక్ తదితరులు ఉన్నారు.

ఉరి వేసుకొని ఒకరి ఆత్మహత్య

రెబ్బెన, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): రెబ్బెన ఇందిరానగర్‌కు చెందిన ఓదానందం (32) ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్టు గ్రామస్థులు తెలిపారు. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం మృతుడికి ఏడు సంవత్సరాల క్రితం శైలజలతో వివాహం జరిగింది. తరుచూ భార్యాభర్తలకు గొడవలు జరుగుతుండటంతో భార్య పుట్టింటికి వెళ్లింది. దీంతో మనస్తాపానికి గురైన ఓదానందం ఆదివారం తెల్లవారుజామున ఇంట్లో ఉరి వేసుకొని మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.



బడులకు రేటింగ్స్

స్వచ్ఛ ఏవమ్ హరిత్ కింద పాఠశాలల ఎంపిక

ఈ నెల 30వరకు దరఖాస్తుల స్వీకరణ

జాతీయ స్థాయిలో ఎంపికైతే రూ. లక్ష ప్రోత్సాహం

వాంకిడి, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విద్య, మౌలిక వసతులు కల్పనతో పాటు ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన వాతావరణ పరిస్థితులు కలిగిన పాఠశాలలకు కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహం అందించనుంది. ప్రతీ ఏడాది స్వచ్ఛ పాఠ శాలలకు నగదు పురస్కారాలను అందిస్తుండగా ఎస్‌హెచ్‌వీఆర్ (స్వచ్ఛ ఏవమ్ హరిత్ విద్యాలయ రేటింగ్) పేరుతో జిల్లా, రాష్ట్ర, దేశస్థాయిలో ఎంపికైన పాఠశాలలకు రూ. లక్ష చొప్పున నగదు పురస్కారాలు ప్రభుత్వం అందిస్తుంది. ఇందులో భాగంగానే 2025- 26 ఏడాదికి గాను పురస్కారాల ఎంపిక కోసం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఎస్‌హెచ్‌వీఆర్ యాప్ ద్వా రా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఈ నెల 30 లోగా దరఖాస్తులు చేసుకోవాలని సూచించింది. ఇప్పటికే దరఖాస్తు చేసుకునే అంశాలపై ఎంఈవోలు, ఆర్‌పీలు సమావేశాలు నిర్వహించి ఉపాధ్యాయులకు అవగాహన కల్పిస్తున్నారు.

జిల్లా నుంచి ఎనిమిది పాఠశాలలు..

పాఠశాలల ఉపాధ్యాయులు నమోదు చేసిన వివరాల ప్రకారం పాయింట్లు కేటాయింపు ఉంటుంది. అందులో అధిక స్టార్స్ వచ్చిన పాఠశాలలను జిల్లా తనిఖీ బృందం సందర్శిస్తుంది. ఇందులో ఎనిమిది పాఠశాలలను తనిఖీ చేసి రాష్ట్రస్థాయికి ఎంపిక చేస్తుంది. అనంతరం రాష్ట్రస్థాయిలో పరిశీలన బృందం పరిశీలించి తుది జాబితాను జాతీయ స్థాయికి పంపిస్తుంది. చివరగా ఎంపికైన పాఠశాలకు లక్ష రూపాయల నగదు ప్రోత్సాహక బహుమతిని ప్రభుత్వం అందజేస్తుంది.

యాప్‌లో రిజిస్ట్రేషన్ ఇలా...

ఎస్‌హెచ్‌వీఆర్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని పాఠశాలలను ఎంచుకున్న తర్వాత సైన్ అప్‌ను క్లిక్ చేయాలి. ఆ తర్వాత పాఠశాల యూడైస్ కోడ్‌ను నమోదు చేసి క్యాప్చర్‌ను ఎంటర్ చేసి కంటీన్యూను క్లిక్ చేయాలి. దీంతో యూడైస్‌లో యూజర్ ఐడీ(స్కూల్) నమోదు చేసిన మొబైల్ నంబరును ఎంటర్ చేస్తే ఓటీపీ వస్తుంది. అనంతరం ఓటీపీ సబ్మిట్ చేసిన వెంటనే పాఠశాలకు సంబంధించిన వివరాలు కనిపిస్తాయి. చివరగా అన్ని వివరాలు చెక్ చేసుకొని పాస్‌వర్డ్‌ను క్రియేట్ చేసుకోవాలి.

ఆరు అంశాలు.. 125 పాయింట్లు

యాప్‌లో పాఠశాలకు సంబంధించిన నీటి వసతి, మరుగుదొడ్లు, చేతుల శుభ్రత, విద్యార్థుల నడవడిక, కార్యకలాపాలు, నిర్వహణ, ప్రకృతి పర్యావరణం వంటి ఆరు అంశాలకు సంబంధించి అరవై ప్రశ్నలు ఉంటాయి.

- నీటి వసతికి 22 పాయింట్లు (1 నుంచి 9 ప్రశ్నలు)
- వినియోగం 27 పాయింట్లు (10 నుంచి 21 ప్రశ్నలు)
- చేతులు కడుక్కోవడం 14 పాయింట్లు (22 నుంచి 27 ప్రశ్నలు)
- కార్యకలాపాల నిర్వహణ 21 పాయింట్లు (28 నుంచి 40 ప్రశ్నలు)
- ప్రవర్తన సామర్థ్య నిర్మాణం 20 పాయింట్లు (41 నుంచి 49 ప్రశ్నలు)
- ప్రకృతి పర్యావరణానికి సంబంధించి 21 పాయింట్లు (50 నుంచి 60 ప్రశ్నలు)కు ఆన్‌లైన్‌లో సమాధానాలు ఇవ్వాలి. మొత్తం 125 పాయింట్లు కేటాయింపు ఉంటుంది. పూర్తి సమాచారాన్ని నమోదు చేసి ఈ నెల 30లోగా దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు.

30 లోగా దరఖాస్తు చేయాలి

శివచరణ్‌కుమార్, మండల విద్యాధికారి



ఎస్‌హెచ్‌వీఆర్ మొబైల్ యాప్‌పై ఇప్పటికే ఉపాధ్యాయులకు అవగాహన కల్పించాము. మొబైల్ యాప్‌లో దరఖాస్తు చేసుకునే సమయంలో వాస్తవ పరిస్థితులను మాత్రమే నమోదు చేయాలి. ఎస్‌హెచ్‌వీఆర్ కోసం ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు ఈ నెల 30 లోగా తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలి. జాతీయ స్థాయిలో ఎంపికైన పాఠశాలలకు రూ. లక్ష ప్రోత్సాహం అందజేస్తారు.

జిల్లాలోని పాఠశాలల వివరాలు

మొత్తం పాఠశాలలు	1,275
ప్రాథమిక పాఠశాలలు	908
ప్రాథమికోన్నత పాఠశాలలు	180
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు	170
కేజీబీవీ పాఠశాలలు	15
మోడల్ స్కూల్స్	02

ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి



ప్రజావాణిలో అర్జీలను స్వీకరిస్తున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్, సెప్టెంబరు 8(ఆంధ్రజ్యోతి): ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ దీపక్ తివారి, ఆర్డీవో లోకేశ్వర్‌రావులతో కలిసి అర్జీదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. కాగజ్‌నగర్ మండలం భట్టుపెల్లి గ్రామానికి చెందిన చాపిడి మీరాబాయి తనకు జారీ చేసిన పెన్షన్ పుస్తకంలో ఆధార్ నంబరు సరిచేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. తమ గ్రామంలోని చాలా మంది వృద్ధులకు పెన్షన్ రావడంలేదని మంజూరు చేయాలని కోరుతూ జైనూరు మండలం బుసిమెట్ట క్యాంపు గ్రామస్థులు అర్జీ సమర్పించారు. కాగజ్‌నగర్ మండలం జంబుగ గ్రామానికి చెందిన డోంగ్రి రాంబాయి తమ తండ్రి పేరిట గల భూమిని వారసులైన తమకు తెలపకుండా కొంత మంది పట్టా చేసుకున్నారని పట్టాను రద్దు చేయాలని దరఖాస్తు అందజేశారు. రెబ్బెన మండలం కొండపల్లి గ్రామానికి చెందిన గుర్లే సత్తయ్య జాతీయ రహదారి నుంచి కొండపల్లి వరకు గల రహదారిని మరమ్మతులు చేయాలని అర్జీ సమర్పించారు. ఆసిఫాబాద్ పట్టణం జన్కాపూర్‌కు చెందిన రమేష్ అనే దివ్యాంగుడు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని అర్జీ సమర్పించారు. పట్టణంలోని జన్కాపూర్‌కు చెందిన జాదవ్ రోహిణి వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

ఈవీఎంల భద్రతకు పటిష్ట చర్యలు

ఆసిఫాబాద్, సెప్టెంబరు 8(ఆంధ్రజ్యోతి): ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల(ఈవీఎం) భద్రతకు పటిష్ఠ చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఈవీఎంలను భద్రపరిచిన గోదాంలను త్రైమాసిక తనిఖీలో భాగంగా అదనపు కలెక్టర్ డేవిడ్, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో పరిశీలించారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ఆసిఫాబాద్, సెప్టెంబరు 8(ఆంధ్రజ్యోతి): తపాలాశాఖ ద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో పోస్టల్‌శాఖ సేవలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాల సేవలను పొందే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ దీపక్ తివారి, ఆర్డీవో లోకేశ్వర్‌రావు, లీడ్‌బ్యాంకు మేనేజర్ రాజేశ్వర్ జోషి, ఇండియా పోస్టు పేమెంట్ బ్యాంకు సీనియర్ మేనేజర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

భూభారతి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

ఆసిఫాబాద్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): భూభారతి చట్టం రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో రెవెన్యూ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. జిల్లాలో భూభారతి పోర్టల్ ద్వారా ఐదువేల వరకు దరఖాస్తులు వచ్చాయన్నారు. ప్రతీ దరఖాస్తును రికార్డులతో సరిచూసి క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. 10 రోజుల్లోగా 100 శాతం దరఖాస్తులను పరిష్కరించే విధంగా అధికారులు కృషి చేయలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, సబ్ కలెక్టర్ శ్రద్ధశుక్లా, ఆర్డీవో లోకేశ్వర్‌రావు, భూకొలతల అధికారి సోమేశ్వర్, తహసీల్దార్లు పాల్గొన్నారు.

రేపు ప్రాదేశిక ఓటర్లు, పోలింగ్ కేంద్రాల తుది జాబితా

ఆసిఫాబాద్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థలకు సంబంధించి ఈనెల 10న ప్రాదేశిక ఓటర్లు, పోలింగ్ కేంద్రాల తుది జాబితాను ప్రచురిస్తామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. జిల్లాలో 15 జడ్పీటీసీ, 127 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయని మొత్తం 3,53,895 మంది ఓటర్లు ఉన్నారని 708 పోలింగ్ కేంద్రాలను జిల్లాలో ఏర్పాటు చేశామన్నారు. ఈనెల 6న ముసాయిదా ఓటరు, పోలింగ్ జాబితాలను ప్రదర్శించామని, అభ్యంతరాలను పరిశీలించి 10న తుది జాబితాను ప్రదర్శిస్తామని తెలిపారు. సమావేశంలో జడ్పీ సీఈవో లక్ష్మీనారయణ, ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్: ఈ నెల 10న తుది ఓటరు జాబితా విడుదల చేస్తామని ఎంపీడీవో కోట ప్రసాద్ తెలిపారు. సోమవారం కాగజ్‌నగర్ ఎంపీడీవో కార్యాలయంలో వివిధ పార్టీల నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటరు జాబితాలో తప్పుల సవరణ పూర్తి చేసినట్టు పేర్కొన్నారు. సమావేశంలో వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

కౌటాలలో కురిసిన వర్షం

కౌటాల, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): కౌటాలలో సోమవారం ఒక్కసారిగా వర్షం కురిసింది. దీంతో చిరు వ్యాపారులకు ఆటంకం ఏర్పడింది. అలాగే పలు ఏరియాల్లో వర్షం నీటితో ప్రజలు పడ్డారు.

ఘనంగా అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం



జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్ దీపక్ తివారి

ఆసిఫాబాద్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో సోమవారం విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్, ఇన్‌చార్జి డీఈవో దీపక్ తివారి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ కలెక్టరేట్ నుంచి కుమరంభీం చౌక్, అంబేద్కర్‌చౌక్‌ల మీదుగా కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతోనే ఉజ్వల భవిష్యత్ లభిస్తుందన్నారు. విద్య ప్రాముఖ్యతను చాటి చెప్పేందుకు ప్రతీ ఒక్కరు పాటుపడాలన్నారు. ఈ ర్యాలీ ద్వారా సమాజంలో అక్షరాస్యతపై అవగాహన పెంపొందించడం జరుగుతుందన్నారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి కటకం మధుకర్, విద్యశాఖ అధికారులు హనుమంతు, శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పంట రుణాలను రెన్యూవల్ చేసుకోండి

బెజ్జూరు, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): బెజ్జూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో రుణాలు పొందిన రైతులు రెన్యూవల్ చేసుకోవాలని సంఘం కార్యదర్శి సత్యనారాయణగౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత ఏడాది, అంతకుముందు తీసుకున్న పంట రుణాలను సకాలంలో చెల్లించి రెన్యువల్ చేసుకోవాలని తెలిపారు.

కాంగ్రెస్, బీజేపీ రైతు వ్యతిరేక పార్టీలు



మాట్లాడుతున్న ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

కౌటాల, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్, బీజేపీ పార్టీలు రైతు వ్యతిరేక పార్టీలని, కేంద్రం రాష్ట్రంలో అధికారంలో ఉన్న రెండు పార్టీలు రైతులకు యూరియా అందించటంలో విఫలమయ్యాయని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విమర్శించారు. సోమవారం కౌటాల మండల కేంద్రంలో జరిగిన బీఆర్ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతీ గ్రామంలో బీఆర్ఎస్ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బసార్కర్ విశ్వనాథ్, సిర్పూరు నియోజకవర్గ కన్వీనర్ లెండుగురే శ్యాంరావు, అర్షద్ హుస్సేన్, కొంగ సత్యనారాయణ, గోలేం వెంకటేష్, మండల కన్వీనర్ బండు పటేల్ ఉన్నారు.

ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం



ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

జైనూర్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని తగ్గించడంపై హర్షం వ్యక్తం చేస్తూ మండల కేంద్రంలోని కుమరంభీం చౌరస్తాలో ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి బీజేపీ నాయకులు సోమవారం క్షీరాబిషేం చేశారు. ఆదేవిధంగా నాయకులు సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకుడు కేంద్రే సుబోద్, బీజేపీ మండల అధ్యక్షుడు మేస్రాం జ్ఞానేశ్వర్, మండల ఉపాధ్యక్షుడు మేస్రాం నాగోరావ్, నాయకులు శేఖర్, మేస్రాం గోపాల్, మేస్రాం దత్తు, గేడాం రుప్‌దేవ్, గేడాం శంభు, మానిక్‌రావ్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట ఏఎన్‌ఎంల ధర్నా



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఏఎన్‌ఎంలు

ఆసిఫాబాద్‌రూరల్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): ఎన్‌సీడీ ప్రోగ్రాంలో ఆన్‌లైన్ నుంచి ఏఎన్‌ఎంలకు విముక్తి కలిగించాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఏఎన్‌ఎంలు కలెక్టరేట్ ఎదుట సోమవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ మాట్లాడుతూ దశాబ్ద కాలం నుంచి ఏఎన్‌ఎంలు ఎన్‌సీడీ ఆన్‌లైన్ చేయడానికి అనేక ఇబ్బందులకు గురవుతున్నారని వారికి పనిభారం తగ్గించాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ వెంకటేష్ దోత్రేకు అందజేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు, ఏఎన్‌ఎం యూనియన్ నాయకులు దివాకర్, చిరంజీవి, సంతోషి, పుణ్యవతి, సునీత, ప్రమీల, సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

● **దివ్యాంగుల ఆధ్వర్యంలో..**

దివ్యాంగులకు, వితంతువులకు, వృద్దులకు పెన్షన్ పెంచాలని డిమాండ్ చేస్తూ సోమవారం కలెక్టరేట్ ఎదుట ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పెన్షన్‌దారులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి థామస్ మాట్లాడుతూ దివ్యాంగులకు ఆరు వేల రూపాయలు, వృద్దులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు నాలుగు వేల పింఛన్ అందించాలని డిమాండ్ చేశారు. లేకుంటే హైదరాబాద్ పట్టణంలో పెన్షన్‌దారులతో మహాగర్జన కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, వీహెచ్‌పీఎస్ నాయకులు రేగుంట కేశవరావు, మల్లేష్, మూర్తి, శ్రీనివాస్, శ్రీశైలం, మహేష్ పాల్గొన్నారు.

ఎంపీడీవోల ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం



బెజ్జూరులో అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తున్న ఎంపీడీవో

జైనూర్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో స్థానిక ఎంపీడీవో సమావేశ మందిరంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులతో స్థానిక సంస్థల ఎన్నికల ఓటర్ల తుది జాబితా పై ఎంపీడీవో సుధాకర్‌రెడ్డి సోమవారం సమావేశం నిర్వహించారు. కోరారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నాయకులు అబ్దుల్ ముకీద్, ఇంతీయాజ్‌లాల, ఆత్రం శంకర్, పెందుర్ ప్రకాష్, మేస్రాం జ్ఞానేశ్వర్, మాజీ వైస్ ఎంపీపీ చిర్లే లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

కెరమెరి: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమా వేశంలో ఎంపీడీవో అంజద్ పాషా, మాజీ ఎంపీపీలు మోతీరాం, కలాం, కాంగ్రెస్ నాయకులు మునీర్ అహ్మద్, లక్ష్మణ్‌రావ్ పూసుంరావ్ పాల్గొన్నారు.

బెజ్జూరు: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన సవవేంలో ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

సిర్పూర్(యు): ఎన్నిక నిర్వహణతో పాటు ఓటరు లిస్టు తదితర అంశాపై చర్చించాలని పిలిచి తనకు వేరే పని ఉందని వెళ్లిపోయి తమను ఎంపీడీవో కృష్ణారావు అవమానించారని వివిధ పార్టీల నాయకులు నిరసన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోడసం ధర్మరావు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఆత్రం దౌలత్‌రావు, ఆత్రం గోవింద్‌రావు, ఆత్రం నాగోరావు, బీజేపి నాయకుడు గేడం శంభు, సీపీఎం నాయకుడు శంకర్ ఉన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల పనుల్లో వేగం పెంచాలి

లింగాపూర్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఎంపీడీవో రామచందర్ లబ్ధిదారులకు సూచించారు. సోమవారం ఆయన మండలంలోని జాముల్‌ధరా గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇళ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసుకోవాలని అన్నారు. ఆయన వెంట ఐకేపీ ఏపీఎం హనవతే సూర్యాకాంత్, ఎంపీవో రజనీకాంత్, లబ్ధిదారులు తదితరులు ఉన్నారు.

రేపు మినీ జాబ్‌మేళా

ఆసిఫాబాద్‌రూరల్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ కార్యాలయంలోని టాస్క్ కేంద్రంలో ఈనెల 10న మినీ జాబ్‌మేళాను నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ తెలిపారు. హైదరాబాద్ పట్టణంలోని హెటిరో కంపెనీలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల కోసం జాబ్‌మేళాను నిర్వహించడం జరుగుతుందన్నారు. 40 జూనియర్ ఆఫీసర్ పోస్టులకు గాను ఎమ్మెస్సీ కెమిస్ట్రీ (అర్గానిక్, అనాలటికల్, ఇనార్గానిక్), 100 జూనియర్ కెమిస్ట్ ట్రైనీ ఉద్యోగాల కోసం బీఎస్సీ కెమిస్ట్రీ, బీఫా, బికాం, 60 జూనియర్ ఇంజనీర్ ట్రైనీ ఉద్యోగాలకు ఐటీఐ(ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, మెకానిస్ట్, మెకానిక్ డిజిల్) డిప్లొమా ఇన్ మెకానికల్/కెమికల్ ఇంజనీరింగ్ విద్యార్హతలు కలిగి ఉన్న 18 నుంచి 25 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన అభ్యర్థులు అర్హులని పేర్కొన్నారు. పూర్తి వివరాల కోసం సెల్ నంబరు 9059888389, 7702284181, 9160608476లలో సంప్రదించాలని సూచించారు.

మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడితే చర్యలు



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా సంక్షేమాధికారి భాస్కర్

ఆసిఫాబాద్‌రూరల్, సెప్టెంబరు 8(ఆంధ్రజ్యోతి): పని ప్రదేశాలలో, సమాజంలో మహిళలపై లైంగిక వేధింపలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా సంక్షేమాధికారి భాస్కర్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సీతారాంతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మహిళ ఉద్యోగులకు పనిచేసే ప్రదేశాలలో ఎదురయ్యే లైంగిక వేధింపులకు నిరోధించడం కొరకు ప్రత్యేక చట్టాలు ఉన్నాయన్నారు. మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం లైంగిక వేధింపులకు పాల్పడితే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మహిళలు వేధింపులకు గురవుతే నిర్భయంగా ఫిర్యాదు చేయలన్నారు. సమావేశంలో జిల్లా సమన్వయకర్త శారద, వైద్యాధికారులు పాల్గొన్నారు.